# కర్నూలు । నంద్యాల వార్త

4 మే 2025 ఆదివారం పేజీలు 4


## కార్డియాలజీ విభాగంలో నూతన బెడ్లను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**- దాత డాక్టర్ విజయ కృష్ణారెడ్డిని అభినందించిన కలెక్టర్**



**కర్నూలు హాస్పిటల్, మే 3, ప్రభాతవార్త ః** కర్నూలు సర్వజన ఆసుపత్రి కార్డియాలజీ విభాగంలో 30 నూతన బెడ్లను జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా శనివారం ప్రారంభించారు. గతంలో కార్డియాలజీ హెడ్ అఫ్ డిపార్టు మెంట్‌గా పనిచేసిన స్వర్గీయ డా.రామకృష్ణారెడ్డి కుమారుడు డా.విజయ కృష్ణారెడ్డి రూ.10 లక్షలతో కార్డియాలజీ విభాగానికి ఆధునిక సౌకర్యం గల 30 బెడ్స్‌ను బహుకరించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈసందర్భంగా పేస్ మేకర్ వేయించుకున్న రోగులు సర్జరీలు చేయించుకున్న వారు, గుండె సంబంధిత చికిత్స పొందుతున్న రోగుల వద్దకు వెళ్లి పరామర్శించారు. వారికి జరిగిన అపరేషన్ అందుతున్న చికిత్స వివరాలను రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ రోగులకు అందిస్తున్న చికిత్స అందుతున్న వైద్యసేవల వివరాలను జిల్లా కలెక్టర్‌కు వివరించారు. తదుపరి కార్డియాలజీ విభాగం క్యాత్ ల్యాబ్‌లో జరుగుతున్న యాంజియోగ్రామ్ సర్జరీని జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా వీక్షించారు. డాక్టర్ చంద్రశేఖర్ సర్జరీ చేస్తున్న విధానాన్ని మానిటర్లలో చూపించి కలెక్టర్‌కు వివరించారు. డాక్టర్ చంద్రశేఖర్, ఆసుపత్రి సూపరిం టెండెంట్ వెంకటేశ్వర్లు, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టి నరసమ్మ, డిప్యూటి సూపరింటెండెంట్ సీతారాములు, ఆసుపత్రి అడ్మిని స్ట్రేటర్ సింధు సుబ్రమణ్యం సంబంధిత డాక్టర్లు పాల్గొన్నారు.

## బొలెరో బైక్ ఢీ.. ఇద్దరు దుర్మరణం..!



**ఎమ్మిగనూరు రూరల్ మే 3 ప్రభాతవార్త ః** ఎమ్మిగనూరు మండల పరిధిలోని సిరాల్ దొడ్డి గ్రామ కర్నూల్ రోడ్డు లో బొలోరో ద్విచక్ర వాహనం ఢీకొని ఇద్దరు వ్యక్తులు దుర్మరణం చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది పోలీసులు తెల్పిన వివరాలు మేరకు కడిమెట్ల కేశన్న. (36)అనంతపురం వాసి రజాక్ (32)వీరు ఇద్దరూ కడిమెట్ల గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా కర్నూల్ నుండి వస్తున్న బొలెరో వాహనం ఢీకొని ద్విచక్ర వాహనంలో ఉన్న ఇద్దరు అక్కడికి అక్కడే మరణించారు. పరిసరా ప్రాంతములోఉన్న వ్యక్తలు పోలీస్ లుకు సమాచారంతెలపగా వెంటనే సంఘటన స్థలంలోకి పోలీసులు చేరుకొని పరిసరాలు గమనించి కేసు నమోదు చేసుకొని ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు పోస్టుమార్టం కి తరలించారు. అనంతపురం వాసి రజాక్ తలా. మొండము వేరుగా పడింది ప్రజలు చూసి చాలా బాధ పడ్డారు.

## ఆటో స్కూటర్ ఢీ ఒకరు మృతి

**– ఒకరి పరిస్థితి విషమం**



**ఆస్పరి,మే 3,ప్రభాతవార్త:** ఆటో స్కూటర్ ఢీ కొనడంతో కోసిగమ్మ(51) అక్కడికక్కడే మృతి చెందగా జాకీర్ అనే యువకుడి పరిస్థితి విషమంగా ఉండడంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. శనివారం మండల కేంద్రమైన ఆస్పరి సమీపంలో పత్తికొండ నుండి వస్తున్న ఆటో ఆస్పరి నుండి పత్తికొండ వైపు వెళ్ళుతున్న స్కూటర్ ఢీ కొన్న సంఘటన చోటు చేసుకుంది. మృతిరాలి భంధువులకు ఆరోగ్యం బగా లేక పోవండతో ఆమె పత్తికొండకు వెళ్ళి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతదేహాన్ని ఆదోని ఏరియా ఆస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతిరాలు తమ్ముడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లుగా సి.ఐ. తెలిపారు.

# నల్లమలలో పెద్దపులుల సంరక్షణ.. ప్రశ్నార్థకం..!?

- ఒకవైపు వేటగాళ్ల ఉచ్చు.. మరో వైపు అనారోగ్యంతో మృత్యుఘోష
- ఇందులో ఏవి నిజాలు..? వరుసగా మృత్యుఘోష పడుతున్న పెద్దపులులు
- ప్రతినెలలో ఏదోఒక రేంజ్‌లో వన్యప్రానులు మృత్యువాత
- వేటగాళ్ళ ఉచ్చులో బలి అవుతున్న వివిధ రకాల మూగ ప్రాణాలు



**శ్రీశైలం - నాగార్జునసాగర్ పెద్దపులుల అభయారణ్యంలో రోజు రోజుకు పెద్దపులుల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని చెప్పవచ్చు. నెల రోజుల క్రితం మృతి చెందిన పెద్దపులి ఆచూకి కనుకోవడంలో అటవీశాఖ అధికారులు విధి నిర్వహాన ఏ విదంగా చేస్తున్నారో దీని బట్టి అందరికి అర్థం అవుతుందని చెప్పవచ్చు. ప్రొటెక్షన్ వాచ్చర్లు, అటవీశాఖ సిబ్బంది, డాగ్ స్క్వాడ్ అందరు ఉన్నప్పటికి ఏదో ఒక రేంజ్‌లో వివిద రకాల వన్యప్రానులు మృత్యుఘోష పడుతునే ఉన్నాయి. నల్లమల అటవీ ప్రాంతంలో పెద్దపులుల అభయారణ్యంగా ఎంతో పేరు గాంచింది. ముఖ్యంగా ఈ ప్రాంతంలో అరుదైన వన్యమృగాలు జంతుజలాం దాగి ఉన్నప్పటికి ఒకవైపు వేటగాళ్ల ఉచ్చులో బలి అవుతున్న వన్యప్రానులు..!**








**ఆత్మకూరు,మే03,ప్రభాతవార్త:** ప్రతి రోజు విది నిర్వహాణలో ఉంటున్న అటవీశాఖ అధికారులు అడవిలో ఏ చిన్న ప్రాణి మృతి చెందిన వెంటనే వాటి వాసన పసికట్టి కనుగోనే అధికారులు నెలరోజులు గడిచిన ఆ ప్రాంతం వైపు ఎందుకు కన్నెత్తి చూడలేదు. అనే విషయం తెలియాల్సి ఉంది. ఆత్మకూరు రేంజ్‌లో వరుసగా జరుగుతున్న వన్యప్రానుల మృత్యుఘోషపై పలు కారణాలు తెలియాల్సి ఉంది. గత మూడు రోజుల క్రితం అదే గుమ్మడాపురం ప్రాంతంతో దుప్పిమాంసం స్వాదీనం చేసుకున్న అటవీశాఖ అధికారులు అది మరవక ముందే పెద్దపులి అనారోగ్యంతో మృత్యుఘోష పట్టిందని విషయం తెలియడంలో ఉల్లికిపాటుకు గురైయ్యారు. గతంలో ఇదే గుమ్మడాపురం బీట్‌లో ఓ పులిపిల్లల తల్లి కను మరుగైన సంఘటన ఇంకా బయటికి రాలేదు. నాలుగు పిల్లలకు జన్మనిచ్చి ఈ పులి పిల్లలు తల్లిని వెతుకుంటూ గ్రామాల దగ్గరకు రావడంతో వాటిని అటవీశాఖ అధికారులు స్వాదీనం చేసుకోని వెంకటేశ్వర జూపార్కుకు తరలించారు. ఇలా చెబకుంటూ పోతే నల్లమల అటవీ ప్రాంతంలో పెద్దపులుల సంరక్షణ రోజు రోజుకు ప్రశ్నార్థకంగా మారిందని వన్యప్రాని ప్రేమికులు వాపోతున్నారు. ఎవరి నిర్లక్ష్యంతో అటవీశాఖలో వరుసుగా మృత్యుఘోష పడుతున్నాయి. గతంలో జాతీయ పక్షి నెమలి మృతి చెందడం జరిగింది. ఇలా చెబుకుంటూ దప్పులు, జింకలు, కనతులు, చిరుత పులులు, పెద్దపులితో సహా అన్ని మృత్యుఘోష పడుతున్నాయి. ఇప్పటికైన అటవీశాఖ అధికారుల నిర్లక్ష్య దోరణి వీడి వన్యప్రానుల సంరక్షణపై దృష్టి సారించాలని పలువురు వన్య ప్రాని ప్రేమికులు వాపోతున్నారు.

## కోవెలకుంట్లలో పారిశుద్ద్యలోపంపై.. మంత్రి ఆగ్రహం

**కోవెలకుంట్ల, మే 3, ప్రభాతవార్త** స్వచ్ఛ ఆంధ్ర స్ఫూర్తితో మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలశాఖ మంత్రి బిసి.జనార్ధనరెడ్డి అన్నారు. శనివారం కోవెలకుంట్ల పట్టణంలోని వాల్మీకినగర్, పాండురంగ స్వామిసర్కిల్ పరిధిలో మురుగునీటి కాలువలను మంత్రి పరిశీలించారు. మురుగునీటి కాలువలు చెత్తా, చెదారంతో నిండి అపరిశుభ్రంగా ఉండటంపై అధికారులపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్లాక్ అయిన మురికికాలువలనున తక్షణమే క్లియర్ చేయాలని ఆదేశించారు. సకాలంలో డ్రైనేజి కాలువ పూడికతీత పనులు చేపడితే ఇటువంటి పరిస్థితి ఉత్పన్నం కాదని మంత్రి సూచించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛంధ కార్య క్రమాన్ని నిర్వహిస్తున్న క్రమంలో ప్రజలు, అధికారులు ప్రభుత్వానికి సహకరించాల్సిన ఆవశ్యకత ఉందని మంత్రి సూచించారు.



## గోనెగండ్లలో పట్టపగలు చోరి..!

**– మొట్టి వీధి, మైనారిటీ కాలనీ ఇండ్లలో చోరి**
**– చోరి జరిగిన ఇండ్లలో నూనే చల్లి వెల్లిన దొంగలు**





**గోనెగండ్ల,మే,3, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలో శనివారం పట్టపగలు రెండిళ్లలో గుర్తు తెలియని దొంగలు చోరికి పాల్పడ్డారు.మొట్టి వీదిలోని పిసారి ఉస్మాన్ ఇంటి తలుపులకు ఉన్న తాళాలు పగల గొట్టి ఇంట్లోకి వెళ్లి బీరువాను పగల గొట్టి చోరికి పాల్పడ్డారు.అలాగే మైనారిటీ కాలనీ లో షాలి ఇంట్లో కూడా దొంగలు చొరబడ్డారు.బీరువాను పగల గొట్టి అందులో బంగారు,వెండి కోసం వెతికారు అలాగే ఇంట్లో అంతా వెతికారు,అక్కడ ఏమి దొంగలకు విలువైన వస్తువులు దొరక్క పోవడంతో బీరువాలో ఉన్న బట్టలను బయట పారవేసి దొంగలు పారిపోయారు.అయితే మొట్టి వీదిలోని పిసారి ఉస్మాన్ కుటుంబసభ్యులు హైదరాబాద్‌లో ఉన్న తమ బంధువులు ఇంట్లో జరుగుతున్న కార్యక్రమానికి వెళ్లేందుకు శనివారం మధ్యహ్నాం 12,ఒంటి గంట మద్యంలో పిసారి ఉస్మాన్‌తో పాటు ఆయన భార్య ఇంట్లో ఉన్న ఇతర కుటుంబసభ్యులను ఉస్మాన్ కుమారుడు నభిభాషా,బస్టాండ్‌కు తీసుకువెళ్లి హైదరాబాద్‌కు వెళ్లే ప్రత్యేక వాహనంలో ఎక్కించి రెండు గంటల లోపు ఇంటి వచ్చాడు.అప్పటికే ఇంటి తలుపులు పగల గొట్టి ఉండటంతో నబిబాషా ఇంట్లో వెళ్లి చూశారు.అప్పటికే బీరువాను పగలగొట్టి అందులో ఉన్న మూడు తులాల బంగారు.50తులాల వెండి,ఒక లక్షరుపాలయల నగదు చోరి చేసి పారిపోయారు.ఇంట్లో చోరి జరినట్లు తన తండ్రి పిసారి ఉస్మాన్ కు ఫోన్ చేసి కుమారుడు తెలపడంతో వెనుతిరిగి గోనెగండ్లకు వచ్చారు.ఇంట్లో ఎంత బంగారు,వెండి,నగదు పోయిందో లెక్కలు వేసుకొని పోలీసులకు ఫిర్యాదు చేశారు.అయితే దొంగలు చాకచక్యంగా ఇంట్లోని నేల బండలపై నూనే పోసి దొంగలు వెళ్లారు.ఇంట్లో దొంగలు నూనే పోసి వెళ్లడంతో చోరి కి పాల్పడిన వారు ఏ ప్రాంతంకు చెందిన వారిని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇంత వరకు ఇంట్లో నూనే చల్లి దొంగతనం చేసిన సంఘటన జరగలేదు. పోలీసులు కూడా పలు కోణాలలో విచారణ చేస్తున్నట్లు తెలుస్తుంది.గంట వ్యవధిలో రెండు ఇండ్లలో చోరికి దొంగలు ప్రయత్నించడం గమనార్హం.దొంగలు ఈ ప్రాంతానికి చెందిన వారా,కాదా అనే కోణంలో కూడా పోలీసులు విచారణ చేస్తున్నట్లు తెలుస్తుంది.బాధితుడు పిసారి ఉస్మాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు సీఐ విజయభాస్కర్ తెలిపారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వాస్తవంగా ఎంత చోరి జరిగింది.చోరి జరిగిన తీరు,గంట వ్యవధిలోనే రెండు ఇండ్లలో చోరి కి పాల్పడం పట్ల సమ గ్రంగా విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## వైకాపా నాయకుడికి మృతికి మాజీ ఎంఎల్ఏ సంతాపం



**చాగలమర్రి, మే 3, ప్రభాతవార్త** మండలకేంద్రమైన చాగలమర్రికి చెందిన వైకాపా నాయకులు సయ్యద్‌బాషామూర్తి అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ మాజీ ఎంఎల్ఏ గంగులబ్రిజేంద్రారెడ్డి శనివారం చాగలమర్రికి చేరుకుని మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢసానుభూతిని తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో రాష్ట్రమైనార్టీసెల్ కార్యదర్శి షేక్‌బాబులాల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీట్‌పరీక్షా కేంద్రాల ఏర్పాట్లను తనిఖీ చేసిన జిల్లా ఎస్‌పి

**నంద్యాల, మే 3, ప్రభాతవార్త ప్రతినిధి** నేషనల్ ఎలిజిబిలిటి కమ్ ఎంట్రెన్స్ టెస్ట (నీట్)పరీక్ష కేంద్రాల ఏర్పాట్లను శనివారం జిల్లా ఎస్‌పి అధిరాజ్‌రాణాసింగ్ తనిఖీ చేశారు. భద్రత ఏర్పాట్లపై తీసుకోవలసిన చర్యలపై పోలీసు అధికారులకు దిశ నిర్దేశం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండ అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. నంద్యాల జిల్లా ఏర్పడిన తర్వాత మొదటి సారిగా ఈనెల 4న ఆదివారం నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ పరీక్ష జరుగనున్న సందర్భంగా జిల్లా ఎస్‌పి అధిరాజ్‌సింగ్‌రాణా పరీక్షకేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏరా ట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి నీట్ పరీక్ష జరుగనున్న కేంద్రాలను గవర్నమెంట్ డిగ్రీకళాశాల, ఇఎస్ఐ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల, జూనియర్ కళాశాల తదితర పరీక్షాకేంద్రలను సందర్శించి కట్టుదిట్టమైన ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నంద్యాల జిల్లాలో నీట్‌పరీక్షలు 1172మంది అభ్యర్థులు రాస్తున్నారన్నారు. నంద్యాల పట్టణంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండ పరీక్షాకేంద్రాలకు విద్యార్థులు సమయానికి చేరుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల చుట్టుప్రక్కల ఉండే జిరాక్సు, ఇంటర్నెట్ సెంటర్లు పరీక్షలు ముగిసేవరకు తెరవడానికి వీలులేకుండ చర్యలు తీసుకోవాలన్నారు. అభ్యర్థులను నిర్దేశించిన సమయం లోపు పరీక్షాకేంద్రంలోనికి వెళ్లి ప్రతిఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్షాకేంద్రంలోనికి అనుమతించాలన్నారు. సెల్‌ఫోన్లు, స్మార్టు వాచ్‌లు, ఎలక్ట్రానిక్ గాడె ట్స్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరాదన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమలులో ఉన్నందున అభ్యర్థులను అక్కడ విధుల్లో ఉన్న సిబ్బంది మినహా ఇతరులను అనుమతించరాదని సూచించారు. అవసరమైతే పరీక్షాకేంద్రాల చుట్టు ప్రక్కల డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటుచేసుకోవాలన్నారు. పరీక్షాకేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగనివ్వకుండ అప్రమత్తంగా బందోబస్తు విధులు నిర్వహించాలని జిల్లా



ఎస్‌పి ఆదేశించారు. జిల్లా ఎస్‌పి వెంట ఆర్‌డిఓ విశ్వనాథ్, తహశీల్దారు ప్రియదర్శిని, నీట్ కో ఆర్డినేటర్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన మంత్రి బీసీ



**బనగానపల్లెరూరల్, మే3, ప్రభాతవార్త:** బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడులు శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి శనివారం భూమిపూజ చేశారు. ఈ మేరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మౌలిక వసతుల కల్పన మరియు పునరుద్ధరణ పనులకు మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి శ్రీకారం చుట్టడం జరిగింది. బనగానపల్లె డిగ్రీ కళాశాలలో మౌలిక వసతుల కల్పన పై గడిచిన ఐదేళ్లుగా పట్టించుకునే నాథుడేలేక విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారని మంత్రి తెలిపారు. దీంతో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత డిగ్రీ కళాశాలలో రూ.4కోట్లతో కనీస మౌలిక సదుపాయాలు మరియు మరమ్మతులు చేపట్టి డిగ్రీ కళాశాలకు సరికొత్త రూపు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నామని మంత్రి అన్నారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వంలో యువనేత, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ విద్యారంగంలో పలు విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పీఎం-ఉషా(ప్రధాన మంత్రి ఉచ్చతర్ శిక్ష అభియాన్ పథకం) కింద రూ.4కోట్లు నిధులు కేటాయింపులతో డిగ్రీ కళాశాలలో మౌలిక సదుపాయాల సౌకర్యాల అభివృద్ధి పనులు చేపడుతున్నమన్నారు. ముఖ్యంగా విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులులేక ఇబ్బందులు పడుతున్నారని దీంతో గ్రౌండ్ ఫ్లోర్ ఆరు గదులలో(జి ప్లస్ 1) డిజైన్‌లతో ఈ నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం టాయిలెట్లు ఉన్నప్పటికి సరిపోకపోవడం, నీటి కొరత కూడా వేధిస్తున్న పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థిని, విద్యార్థులకు అదనంగా చెరో ఒక టాయిలెట్ల నిర్మాణం చేపడుతున్నమన్నారు. కాంపౌండ్‌వాల్ లేకపోవడంతో కళాశాలలో పలుమార్లు దొంగతనాలు జరిగిన పరిస్థితి ఉన్న నేపథ్యంలో 500మీటర్ల కాంపౌండ్‌వాల్ నిర్మాణం కూడా చేపడుతున్నమన్నారు. డిగ్రీ కళాశాలలో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా బిల్డింగ్ పునరుద్ధరణ పనులతోపాటు ఫర్నీచర్ కూడా అందజేయనున్నమన్నారు. ఈ డిగ్రీ కళాశాల అభివృద్ధి పనులను సాధ్యమైనంత వేగంగా పూర్తి చేయడానికి కృతనిశ్చయంతో ఉన్నమన్నారు. ఖచ్చితంగా వచ్చే ఏడాది సంక్రాంతి నాటికి పూర్తి చేయడమే లక్ష్యంగా పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు, టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, కాపులపల్లె సర్పంచ్ తులసిరెడ్డి, యనకండ్ల ఖాదర్, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మద్దిలేటిస్వామి పెద్దగుండంలో బాలుడు గల్లంతు

**– ఆచూకీ కోసం గాలింపు చర్యలు**





ఎట్టకేలకు లభ్యమైన బాలుడు మృతదేహం గల్లంతైన జులకంటి మణీధర్(17) మృతదేహం ఎట్టకేలకు శనివారం రాత్రి పొద్దు పోయాక లభ్యమయింది. ఉప కమిషనర్ మరియు ఆలయ ఈవో రామాంజనేయులు సి ఐ డి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కొనసాగిన గాలింపు చర్యలు చేపట్టగా ఎట్టకేలకు లభ్యమయింది అని సీఐ వెంకటేశ్వర రావు తెలిపారు

**బేతంచెర్ల, మే3, ప్రభాతవార్త:** ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రం శ్రీ మద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి క్షేత్ర ఆవరణంలోని పెద్దగుండంలో జులకంటి మణిధర్(17) అనే బాలుడు శనివారం గల్లంతయ్యాడు. ఆచూకీ కోసం ఆలయ ఉపకమిషనర్ మరియు ఆలయ ఈవో రామాంజనేయులు, సీఐ వెంకటేశ్వరరావుల ఆధ్వర్యంలో గాలింపు చర్యలు చేపట్టారు. మండల పరిధిలోని అంబాపురం గ్రామానికి చెందిన జులకంటి రామాంజనేయులు కుమారుడైన మణిధర్ తన మేనమామ పిల్లల కేశఖండన మహోత్సవానికి హాజరయా ్యడు. అనంతరం సరదాగా పెద్దగుండంలో ఈత కొట్టేందుకు వెళ్లి గల్లంతయ్యాడని తెలిపారు. ఆచూకీ కోసం మధ్యాహ్నం నుండి రాత్రి పొద్దుపోయేంత వరకు గాలింపు చర్యలు చేపట్టినా లభ్యం కాలేదు.

## డ్రైవర్ నిర్లక్ష్యంతోనే.. నిండు ప్రాణాలు బలి..!?

**: సంఘటన స్థలాని పరిశీలన చేసిన ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్**
**: ఆకస్మాతుగా బ్రేక్ వేయడంతోనే ప్రాణ సంఘటన**





**ఆత్మకూరు,మే03,ప్రభాతవార్త:** పదవతరగతి పరీక్షలు ఫలితాలు రావడం విద్యార్థులో ఆనందం జరుపుకోవడం కుటుంబంతో కలసి దైవదర్శనానికి శ్రీశైలం బయలుదేరి తిరుగు ప్రయాణంలో ప్రాణాలను కోల్పోయిన సంఘటన నేటికి మరవలేని విషయంగా మారిందని చెప్ప వచ్చు. ఈ సంఘటనపై ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్, అర్బన్ సిఐ రాము పర్యవేక్షణలో శనివారం బైర్లూటి – ఆత్మకూరు మద్యలో జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదం సంఘటనపై విచారణ చేపట్టారు. ఈ విచారణలో ఒక కీలోమీటరు వరకు రోడ్డు ఎలాంటి మలుపు లేకుండా ఉన్నప్పటికి వాహానం నడిపే డ్రైవర్ ఆకస్మాత్తుగా బ్రేక్ వేయడంతోనే ఈ ప్రమాదం జరిగిందని డిఎస్పీ వెల్లడించారు. వాహనదారులు, రోడ్డు ప్రమాదాలపై జాగ్రత్తలు పాటించే విదంగా నల్లమల ఘాట్ రోడ్డులో ప్రయాణం కొనసాగించాలని వివరించారు. అతి వేగం ఆకశ్మిక బ్రేక్‌లు వేయడం వలనే ఆదోని పట్టణానికి చెందిన ఐదు మంది నిండు ప్రాణాలు కోల్పోయారిన గుర్తు చేశారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా వాహనదారులు అడవి ప్రాంతంలో అతి వేగం మించి డ్రైవింగ్ చేయరాదని సూచించారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన తలుచుకుంటేనే ఎంతో భాదకరంగా ఉందని అన్నారు. ఒక చిన్న తప్పుతో డ్రైవర్ చేసిన నిర్లక్ష్యానికి ఆకశ్మిక బ్రేక్ వేయడంతోనే ఈ సంఘటన జరిగిన్నట్లు తెలిపారు. బైర్లూటి సమీపంలో కుటుంబ సభ్యులు అందరు కలసి కాస్తా ఊపిరి పీల్చుకునేందుకు పది నిమిషాల పాటు అక్కడ సమయం కేటాయించి బయలుదేరి కొంచెం ముందుకు వచ్చిన క్రమంలోనే ఎలాంటి మలుపు లేకపోయినప్పటికి డ్రైవర్ చేసిన నిర్లక్ష్యానికి ఏకంగా ఐదు ప్రాణాలు బలి కొన్నారు. శ్రీశైలం వెళ్లె వాహనదారులకు ఘాట్ రోడ్డులో అడవి మార్గంలో తమ వాహనదారులు అతి వేగంతో నడపకుండా సరైన డ్రైవింగ్ చేసుకుంటూ ఇతర ప్రాణాలను దృష్టిలో ఉంచుకోని మలుపులను స్పీడ్ బ్రేక్‌లను గుర్తించుకుంటూ వాహనాలను నడపాలని సూచించారు.ఆత్మకూరు అర్బన్ సిఐ రాము, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లాను సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దండి : జిల్లా కలెక్టరు



నంద్యాల, మే 3, ప్రభాతవార్త ప్రతినిధి
నవోదయం 2.0 కార్యక్రమం క్రింద నంద్యాల జిల్లాను సారారహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ చాంబర్‌లో మద్యం వ్యసనం వల్ల కలిగే చెడు ప్రభావాలు-నియంత్రణపై కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్‌శాఖ డిప్యూటీ కమీషనర్ రవికుమార్, డిఆర్‌డిఏ పిడి శ్రీధర్‌రెడ్డి, డిఎం అండ్‌హెచ్‌ఓ వెంకటరమణ, డిఇఓ జనార్ధనరెడ్డి, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరిండెంట్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు రాజకుమారి మాట్లాడుతూ నవోదయం 2.0 కార్యక్రమం క్రింద 129 గ్రామాలను సారారహిత గ్రామాలుగా తీర్చిదిద్ది సారారహిత నంద్యాల జిల్లాగా తీసుకువచ్చేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో ప్రజలకు సారావల్ల కలిగే అనర్థాలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా డోన్, బనగానపల్లె, ఆత్మకూరు మండలాల పరిధిలో 19 గ్రామాలు ఎ కేటగిరిగా, 19 గ్రామలు బి కేటగిరిగా, మిగిలిన గ్రామాలు సారా విక్రయకేంద్రాలుగా ఉన్నాయని.. ఆయా గ్రామాల పరిధిలో సారావల్ల కలిగే పరిణామాలను ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వ్యసన విముక్తి కేంద్రం(డిఅడిక్షన్ సెంటర్)ను పూర్తిస్థాయిలో ఏర్పాటుచేసి మెరుగైన సేవలు అందించాలని కలెక్టరు రాజకుమారి సూపరిండెంట్‌ను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం మద్యం వ్యసనపరుల కోసం వ్యసన విముక్తికేంద్రం(డిఅడిక్షన్‌సెంటర్)లో పూర్తి స్థాయి ఏర్పాటుచేసి కార్పొరేట్ స్థాయిలో సేవలందించాలని సూచించిందన్నారు. వ్యసన పరుల కోసం ప్రత్యేకవార్డును ఏర్పాటుచేసి పురుషుల కోసం ఐదు, స్త్రీల కోసం ఐదు బెడ్లు ఏర్పాటుచేయాలన్నారు. అలాగే ట్రీట్మెంట్ కోసం నమోదయ్యే వారి పేర్లను గోప్యంగా ఉంచి వారికి వైద్యం అందజేస్తామనే భరోసాను కల్పించాలన్నారు. ప్రతినెల రెండవ, నాలుగవ శనివారాల్లో మద్యం నివారణపై అవగాహన కల్పించాలన్నరు. నవోదయం కార్యక్రమం క్రింద అవగాహన కల్పించడం ద్వారా గడ్డిమేకలపల్లి గ్రామాన్ని సారారహిత గ్రామంలో తీరి చ్చిదిదా ్దమని ప్రొహిబిషన్ ఎక్సైజ్‌శాఖ డిప్యూటీ కమీషనర్ కలెక్టరుకు నివేదించారు. డోన్ మండలంలో అలెబాద్ తండాలో పెద్దఎత్తున సారా తయారీ చేస్తున్నారని, అక్కడి నుంచి సుమారు 10 ప్రాంతాలకు సరఫరా చేయడం జరుగుతుందని, ఆ తండాపై దృష్టి సారించి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టరుకు వివరించారు.

## అమరావతికి తరలిన కూటమి నాయకులు



వెల్దుర్తి, మే3, ప్రభాతవార్త
అమరావతి పున:ప్రారంభం చంద్రబాబునాయుడు అధ్యక్షతన భారత ప్రధాని నరేంద్రమోడి బహిరంగ సభకు వెల్దుర్తి మండలం నుంచి కూటమి నాయకులు భారీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో భాగంగా పత్తికొండ నియోజకవర్గ రైతుసంఘం అధ్యక్షులు, సీనియర్ తెదేపా నాయకులు గుంటుపల్లి ఈదుల వెంకటరాముడు, తెదేపా నాయకులతో కలిసి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జేఎస్‌డబ్ల్యూ ఉద్యోగులకు ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్

- ఫైనల్ విజేత మైన్స్ బ్లాస్టర్ జట్టు



**గడివేముల, మే03, ప్రభాతవార్త;** మండలంలోని బిలకలగూడూరు గ్రామ సమీపంలోని జిందాల్ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం యూనిట్ హెడ్ నవనీత్‌కుమార్ చౌహాన్, టెక్నికల్ హెడ్ సంజయ్‌శర్మ, హెచ్‌ఆర్ హెడ్ కుమార్, వినీత్‌సిన్హా ఆధ్వర్యంలో జిందాల్ సిమెంట్ ఫ్యాక్టరీ ఉద్యోగులకు క్రికెట్ మ్యాచ్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ శనివారం నిర్వహించారు. ఈ టోర్నమెంటులో జిందాల్ ఎంప్లాయిస్ మొత్తం ఆరు జట్లు పాల్గొనగా ఫైనల్ విజేతగా మైన్స్ బ్లాస్టర్ జట్టు గెలుపొందింది. గెలుపొందిన జట్టుకు నగదు బహుమతిని, ట్రోఫీని అందజేసినట్లు జిందాల్ యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా యాజమాన్యం మాట్లాడుతూ ఉద్యోగులు పని ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు క్రీడలు నిర్వహించడం జరిగిందన్నారు. క్రీడలు మానసికోల్లాసాన్నిస్తాయని చెప్పారు. ఈవిధంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని ఉద్యోగులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిందాల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ట్రస్ట్ ద్వారా సేవ చేయడానికి సహకరిస్తాం

కల్లూరు, మే 3, ప్రభాతవార్తః



ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు చేయడానికి సహకరిస్తామని క్లస్టర్-6 ఇంచార్జ్ వై రామేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ వి రాంభూపాల్ చౌదరి ఎడ్యుకేషనల్ సొసైటి (ట్రస్ట్) ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. హైదరాబాద్‌లోని జూబ్లి హిల్స్ చెక్ పోస్టు దగ్గర వెయ్యి (1000) బట్లర్ మిల్క్ ప్యాకెట్లు పంపిణి చేయడం ఆనందంగా ఉందన్నారు. తెలంగాణలో కూడ మా ట్రస్ట్ అఫీసును ఓపెన్ చేయడం అక్కడ కూడ మా ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు చేయడానికి ఎప్పుడు ముందుంటామని వై రామేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో కో ఆర్డినేటర్ ధరణి మరియు సొసైటి సభ్యులు రమణ, రవీందర్, విశాల్, శివ, శ్రీనివాస్, ఖైరతాబాద్ టిడిపి ఇంచార్జ్ అల్లు, మల్లిఖర్జున నాయుడులు పాల్గొన్నారు.

## వీధి కుక్కలను తరిమివేయాలని నగర పంచాయతీ ఎదుట రాస్తారోకో

- చర్యలు తీసుకుంటామని అధికారుల హామీతో విరమణ



**బేతంచెర్ల, మే3, ప్రభాతవార్త:** పట్టణంలోని హనుమాన్‌నగర్ కాలనీలో ఈనెల 2వ తేదిన అత్ యంత దారుణంగా వీధి కుక్కలు బాలుడిని కొరికి చంపిన సంఘటనతో కోపోద్రిక్తులైన జనం నగర పంచాయతీ ఎదుట రోడ్డు పై శనివారం రాస్తారోకో చేపట్టారు. వీధి కుక్కలను గ్రామంలో లేకుండాగా చేయాలని అధికారులు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. అలాగే ఎవరు వీధి కుక్కలను గ్రామం నుండి తరలించే విషయంలో అడ్డువచ్చినా వారి పై చర్యలు చేపట్టాలని రాస్తారోకో చేపట్టారు. దీంతో నగర పంచాయతీ కమిషనర్ హరిప్రసాద్, చైర్మన్ సి.హెచ్.చలంరెడ్డి, సీఐ వెంకటేశ్వరరావు, తహసీల్దార్ విద్యాసాగర్ నిరసనకారుల వద్దకు చేరుకున్నారు. నగర పంచాయతీ తరుపున జరిగిన దానికి క్షమాపణ చెబుతున్నామన్నారు. అనంతరం తాము గ్రామంలో వీధికుక్కలను తీసుకువెళ్లి ఇంజక్షన్లు చేయించడం జరుగుతుందని వెంటనే చర ్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అలాగే కుక్కల తరలింపు విషయంలో అడ్డు వచ్చిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో నిరసనకారులు రాస్తారోకోను విరమించారు. రాస్తారోకో విరమించి వీధికుక్కలను గ్రామం నుండి తరిమివేయాలని నిరసనకారులు, ప్రజా సంఘాల ప్రతినిధులు ఫిర్యాదు చేశారు.

## ఘనంగా 66వ ఏఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**బేతంచెర్ల, మే3, ప్రభాతవార్త:** పట్టణంలోని సీపీఐ కార్యాలయం నందు శనివారం ఏఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల నాయకుడు మధు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. మాజీ ఏఐవైఎఫ్ జిల్లా సమితి సభ్యులు యన్నా భార్గవ్ ఏఐవైఎఫ్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్రంలో ప్రభుత్వాలు యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామని గద్దెనెక్కాయని ఆ తరువాత పెడచెవిన పెట్టి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యాయన్నారు. వీటిని సాధించుకోవడం కోసం ప్రభుత్వాల పై పోరాటాలకు యువత సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, మధు, సాయి, రాజు, కిరణ్, ఆజామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరు ప్రాంత అభివృద్ధికి కృషిచేయాలి

- జిల్లా కలెక్టరుకు విన్నవించిన జనసేన నేత వెంకప్ప

ఆలూరు రూరల్, మే 3, ప్రభాతవార్త




వెనుకబడిన ఆలూరు ప్రాంత అభివృద్ధికి కృషిచేయాలని జిల్లా కలెక్టరు రంజిత్‌బాషను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందించినట్లు ఆలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి తెర్నెకల్ వెంకప్ప తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలుఅంశాలపై చర్చించామన్నారు. వందికోన రిజర్వాయరు కోసం అవసరమైన రూ.250కోట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ప్రత్యేక చొరవ చూపాలన్నారు. జలజీవన్, అమృతధార పథకాల ద్వారా దాహార్తిని తీర్చాలన్నారు. గ్రామ రహదారులు, సిసిరోడ్లు, డ్రైనేజిలను నిర్మించాలని కోరామన్నారు. గత వారం ఉపముఖ్యమంత్రి కార్యాలయంలో అధికారులతో విజయవాడలో సమావేశమై నియోజకవర్గానికి అవసరమైన బడ్జెట్ గురించి చర్చించినట్లు ఆయన తెలిపారు. అన్ని అంశాలపై కలెక్టరు సానుకూలంగా స్పందించారని వెంకప్ప తెలిపారు.

## జాబ్‌కార్డు ఉన్న ప్రతిఒక్కరికీ ఉపాధి పనులు కల్పించాలి

- ఎంపీడీఓ వరలక్ష్మి
- ఉపాధి పనుల కల్పనలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

హాలహర్వి, మే03, ప్రభాతవార్త;



వ్యవసాయ కూలీలు వలసలు వెళ్లకుండా జాబ్‌కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఉపాధి హామీ పనులు కల్పించాలని ఎంపీడీఓ వరలక్ష్మి ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. శనివారం సా ్థనిక మండల పరిషత్ కార్యాలయంలో ఆమె ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని గూళ్యం, జె.హొసళ్లి, సిద్ధాపురం తదితర గ్రామాల్లో ఉపాధి పనులు కల్పించలేదని, జీవనోపాధి కోసం వేరే ప్రాంతాలకు కూలీలు పనులకు వెళ్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు నిర్లక్ష్యం వల్లే వ్యవసాయ కూలీలకు పనులు కల్పించడంలేదని మండిపడ్డారు. మండలంలోని అన్ని గ్రామాల్లో వ్యవసాయ కూలీలకు ఉపాధి పనులు కల్పించి వలసలు నివారించాలని ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. ఉపాధి పనులు ప్రారంభించడంలో ఫీల్డ్ అసిస్టెంట్లు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.

## తెర్నెకల్‌లో త్రీ ఫేస్ లైన్ పనులు ప్రారంభించాలి

- కర్నూలు ఎస్ఈని కోరిన తెర్నెకల్ సర్పంచ్ అరుణ్‌కుమార్



**దేవనకొండ, మే03, ప్రభాతవార్త;** మండలంలోని తెర్నెకల్ గ్రామంలో 24 గంటల విద్యుత్ (త్రీ ఫేస్ లైన్) పనులు ప్రారంభించాలని తెర్నెకల్ సర్పంచ్ అరుణ్‌కుమార్ శనివారం కర్నూలులోని సూపరింటెండెంట్ ఇంజనీర్ ఉమాపతిని కలిసి అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో తుప్పు పట్టిన ఐరన్ పోల్స్, దెబ్బతిన్న సిమెంట్ పోల్స్, అవసరం అయిన చోట కొత్త పోల్స్ వేయాలన్నారు. మెయిన్ రోడ్డులోని బస్టాండు ప్రాంగణంలో రవాణాకు ఇబ్బందిగా మారిందని, ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చాలని అర్జీలో పేర్కొన్నట్లు తెలిపారు. స్పందించిన ఎస్ఈ నెలలోపు వర్క్ మొదలు పెడతామని, కొత్త బ్యాచ్ రాగానే పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారని సర్పంచ్ తెలిపారు.

## తెర్నెకల్‌లో బ్యాంకు తరలింపును అడ్డుకున్న గ్రామస్తులు

- మరోచోటికి మార్చరాదని ధర్నా



**దేవనకొండ, మే03, ప్రభాతవార్త;** మండలంలోని తెర్నెకల్ గ్రామంలో ఉన్న ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు గ్రామంలో మరో చోటుకు తరలించరాదని ఆ గ్రామస్తులు శనివారం బ్యాంకు ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా గ్రామపెద్దలు సత్యరాజు, చిన్నవెంకప్ప, సీపీఎం నాయకులు బజారి మాట్లాడుతూ గత అనేక సంవత్సరాల నుంచి గ్రామ బస్ స్టేషన్ సమీపంలో అందరికీ ఆమోదయోగ్యమైన, అనిన రకాల సౌకర్యాలు కలిగిన భవనంలో రైతులకు, బ్యాంకు ఖాతాదారులకు సేవలు అందిస్తున్న బ్యాంకును గ్రామ చివరన హంద్రీవాగు సమీపం వద్దకు తరలించడం తగదన్నారు. బ్యాంకు మేనేజర్ నిర్లక్ష్యంతోనే జరుగుతోందన్నారు. సంబంధిత బ్యాంకు ఉన్నతాధికారులు ఆలోచించాలన్నారు. బ్యాంకు తరలింపుపై స్పష్టమైన హామీ ఇచ్చేంతవరకు ఆందోళన విరమించమని తెలపడంతో బ్యాంకు మేనేజర్ శశికుమార్‌రెడ్డి ధర్నా న్విహిస్తున్న గ్రామస్తులతో మాట్లాడి ఈ విషయంపై సంబంధిత బ్యాంకు శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడతానని తెలపడంతో వారు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నామాల శ్రీనివాసులు, ఉప సర్పంచ్ బెల్ ఈరన్న, సీపీఎం నాయకులు పరమేష్, గ్రామపెద్దలు పులికొండ, శ్రావణి, మాదన్న, గ్రామస్తుఉల పాల్గొన్ననరు.

## గిరకబండి లాగుడు పోటీల్లో విజేత గుడికల్లు వృషభాలు..

- విజేత వృషభాల యజమానులకు బహుమతులు అందజేత



**దేవనకొండ, మే03, ప్రభావార్త;** మండలంలోని తువ్వదొడ్డి గ్రామంలో కాశిరెడ్డి నాయన ఆరాధన ఉత్సవాల్లో భాగంగా శనివారం గ్రామపెద్దలు, గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన గిరకబండి లాగుడు పోటీల్లో ఎమ్మిగనూరు మండలం గుడికల్లు గ్రామానికి చెందిన రంగయ్య వృషభాలు (2800 అడుగులు లాగి) మొదటి విజేతగా నిలిచాయి. దాతలు రామకొండ లక్ష్మిరెడ్డి, చక్రాల రామిరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు రూ.20 వేలను అందజేశారు. పెద్దకడబూరు మండలం హనుమాపురం గ్రామానికి చెందిన గోవిందప్ప వృషభాలు (2478 అడుగులు లాగి) రెండో స్థానం నిలిచాయి. దాతలు వడ్డే సుంకన్న, గంగన్నలు రూ.15 వేలు బహుమతిగా అందజేశారు. అలాగే ఎమ్మిగనూరు మండలం గుడికల్లు గ్రామానికి చెందిన ఆకుల మంగయ్య వృషభాలు (2400 అడుగులు లాగి) సమానంగా లాగడంతో 4, 5 విజేతగా ప్రకటించారు. దాతలు నాగభూషణ్‌రెడ్డి, చిట్యాల మాదన్న ఒక్కొక్కరికి రూ.3750 ప్రకారం అందజేశారు. ఆలయంలో గ్రామ మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సాయంత్రం స్వామివారి ప్రభోత్సవాన్ని గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నాటుసారా విక్రయించే వారిపై పిడియాక్టు అమలుచేస్తాం



**కర్నూలు హాస్పిటల్, మే 3, ప్రభాతవార్తః** నవోదయం కార్యక్రమంలో భాగంగా కర్నూలు నగరంలో ఉన్న బంగారుపేటలో నాటుసారాపై విస్తృత దాడులు నిర్వహించడం జరిగింది. ఈదాడుల్లో 600 లీటర్ల బెల్లం ఊట, 120 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకోవడం జరిగిందని పట్టుబడిన నాటుసారా నీలిశికారి రాజమ్మ, నీలిశికారి రోజా, బంగారుపేట నీలిశికారి భారతి నందికొట్కూరు వీరిని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు తెలిపారు. 10 లీటర్ల నాటుసారాయితో కలిగి వున్న శారద ఓర్వకల్లు అనే వ్యక్తిని అరెస్టుచేసి రిమాండ్‌కు పంపడం జరిగిందన్నారు. నవోదయంలో భాగంగా నాటుసారా తయారుచేయడం, విక్రయించడం, రవాణా చేయడం, కలిగివుండడం చట్టరీత్యానేరమని తెలియజేస్తు ఇకపై దాడులు విస్తృతం చేస్తామన్నారు. నాటుసారా విక్రయించే వారిపై పిడియాక్టు అమలుచేయడం జరుగుతుందన్నారు. ఈదాడుల్లో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎనో ్ఫర్స్‌మెంట్ కర్నూలు రాజశేఖర్ గౌడ్, అసిసె ్టంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఈఎస్‌టిఎఫ్ రామకృష్ణారెడ్డి, ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ చంద్రహాస్, ఎస్ఐలు రెహనా, రవితేజ, సిబ్బంది, చంద్రపాల్, రామలింగయ్య, మధు, లక్ష్మిబాయి, సువర్ణమ్మ, మధుసూధన్‌రెడ్డి, శ్రీనివాసగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీహెచ్‌ఏ మేల్ పోస్టుల కౌన్సిలింగ్ తదుపరి అదేశాల మేరకు జరుగుతాయి

**కర్నూలు హాస్పిటల్, మే 3, ప్రభాతవార్తః** ఎంపీహెచ్‌ఏ మేల్ పోస్టుల కౌన్సిలింగ్ 3-05-2025 శనివారం జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయం నందు జరగాల్సి ఉండగా నంద్యాల జిల్లా నందు ఇదే పోస్టుల కౌన్సిలింగ్ నిర్వహించారు. కానీ కొందరు అభ్యర్థులు కర్నూలు మరియు నంద్యాల జిల్లా రెండు జిల్లాలకు కలిపి కౌన్సిలింగ్ జరపాలని వినతిపత్రం ఇచ్చినందున డైరెక్టర్ అఫ్ హెల్త్ వారికి క్లారిఫికేషన్ కొరకు రాయడం జరిగిందని తెలియజేశారు. తదుపరి అదేశాలు వచ్చిన తరువాత మరలా కౌన్సిలింగ్ నిర్వహించడానికి తేదిని ప్రకటిస్తామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి తెలిపారు.

## ప్రజలు చట్టాల గురించి తెలుసుకోవాలి

- సీనియర్ సివిల్ జడ్జి యజ్ఞ నారాయణ



**ఆదోనిలీగల్, మే03, ప్రభాతవార్త;** గ్రామాల్లోని ప్రజలు చట్టాల గురించి తెలుసుకోవాలని ఆదోని సీనియర్ సివిల్ కోర్టు జడ్జి యజ్ఞ నారాయణ అన్నారు. ఈ మేరకు శనివారం మండలంలోని బల్లేకల్ గ్రామంలో మండల న్యాయసేవాధికారి సంస్థ ఆధవర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ చట్టాల గురించి తెలుసుకోవాలన్నారు. కోర్టుల్లో రాజీ కాదగిన కేసులకు ప్రతి మూడు నెలలకోసారి జాతీయ మెగా లోక్‌అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకోవచ్చన్నారు. ఇందులో చెక్‌బౌన్స్ కేసులు, మనోవర్తి, విడాకుల కేసులు, మోటార్ వాహనాల యాక్సిడెంట్ కేసులు తదితర కేసులు ఉంటాయన్నారు. భవన నిర్మాణ కార్మికులు హక్కులు, పథకాల గురించి వివరించారు. ప్రతి భవన నిర్మాణ కార్మికుడు ఈ శ్రమకార్డును నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, కోర్టు, పోలీసులు ఉన్ననరు.

## బాధితా కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

- ఆదోని జనసేన పార్టీ నాయకులు యం.పులిరాజు



**ఆదోనిలీగల్, మే03, ప్రభాతవార్త;** నంద్యాల జిల్లా బైర్లూటీ వద్ద శ్రీశైలంకు వెళ్లి తిరిగొస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆదోనివాసులు మృతిచెందడం బాధాకరమని ఆదోని జనసేన పార్టీ నాయకులు యం.పులిరాజు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ బాధితా కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అవసరమైన అన్ని చర్యలు ప్రభుత్వం వెంటనే తీసుకుంటుందన్నారు. ప్రతి కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. ఇలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీసుశాఖ చర్యలు తీసుకోవాలని కోరారు.

## రైళ్లపైకి రాళ్లు రువ్వినా, చైన్ లాగినా కేసులు నమోదు చేస్తాం

- ప్రాణం విలువైనది.... కదులుతున్న రైలులో ఎక్కవద్దు...
- ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్న రైల్వే ఎస్ఐ మల్లేశ్వరయ్య



**ఆదోనిలీగల్, మే03, ప్రభాతవార్త;** రైళ్లపైకి రాళ్లు రువ్వినా, చైన్ లాగినా కేసులు నమోదు చేస్తామని రైల్వే ఎస్ఐ మల్లేశ్వరయ్య అన్నారు. మనిషి ప్రాణం విలువైనదని, అది దేవుడు ప్రసాదించిన గొప్పవరంగా భావించాల్సిన అవసరం ఉందని చెప్పారు. శనివారం మండలంలోని కుప ్పగల్, ఎరిగేరి, పాండవగల్లు గ్రామాల్లోని ప్రజలు, ప్రయాణికులకు అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. రైలులో ప్రయాణించేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. చుట్టూ పక్కల ఉన్న అపరిచితులతో అనుకూలంగా ఉండకూడదన్నారు. ఎవరైనా అనవసరంగా రైలు చైన్ లాగితే అది చట్టరీత్యా నేరమన్నారు. జరిమానాతో పాటు రైలే ్వ యాక్ట్ ప్రకారం జైలు శిక్ష ఉంటుందన్నారు. ఆకతాయిలు చాలా మంది రైళ్లపైకి రాళ్లు రువ్వడం చేస్తున్నారని, అది నేరమన్నారు. రైలులో ప్రయాణించే మహిళలు తమతమ ఆభరణాలను బయటకు కనిపించేలా ఉంచకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. దుస్తులు ధరించడంలో భారతీయ సంస్కృతి పాటించాలన్నారు. టికెట్ లేకుండా ప్రయాణించడం కూడా చట్టరీత్యా నేరమన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే సిబ్బంది శ్రీనివాస్‌రావు, ప్రజలు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని బైక్ ఢీకొని ఇద్దరికి గాయాలు

కొత్తపల్లె, మే 3, ప్రభాతవార్తః
ఎదురుగా వస్తున్న ఓ బైక్‌ను మరో గుర్తుతెలియని బైక్ ఢీకొట్టడంతో ఇద్దరు వ్యక్తులకు రక్తగాయాలు అయిన సంఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే మండలంలోని ఎర్రమఠం గ్రామ పంచాయితీ మజరా గ్రామమైన పాతమడుగుల గ్రామానికి చెందిన నాగరాజు, వెంకటనారాయణ, విజయుడు సుమన్ అనే యువకులు ఒక బైక్‌పై కొత్తపల్లె మండల కేంద్రానికి సొంత పనులపై వెళ్లారు. పనులు ముగించుకొని గ్రామానికి తిరిగి వస్తున్నారు. ఈక్రమంలో పెద్దగుమ్మాడాపురం గ్రామం బస్ షెల్టర్ సమీపంలోని ఈచెట్ల మలుపువద్ద ఎర్రమఠం వైపు వస్తున్న గుర్తుతెలియని ఓ బైక్ ఢీకొట్టింది. దీంతో వారందరు కిందపడిపోయారు. ఇందులో నాగరాజుకు మంచేతికాలు తోడభాగంలో విరిగిందని వెంకటనారాయణ తీవ్రంగా గాయపడ్డారు. మిగిలిన ఇద్దరికి స్వల్పగాయాలు అయ్యాయి. వారు తెరుకొని 108కు ఫోన్‌చేసి సమాచారం ఇచ్చారు. ఇంతో ఓ ఆటోలో వెళ్తుండగా 108 వాహనం సింగరాజుపల్లె గ్రామం వద్ద బాధితులను అందులో ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

# డిఎస్సీ-2025 సెకండరీ గ్రేడ్ టీచర్ అభ్యర్థులకు ఉచిత అన్‌లైన్ కోచింగ్

-ఎంపీ బస్తిపాటి నాగరాజు

**కర్నూలు విద్య, మే 3, ప్రభాతవార్త:** కర్నూలు పార్లమెంట్ బస్తిపాటి నాగరాజు సహకారంతో జిల్లా యువజన సంక్షేమ శాఖ సెట్కూరు జిల్లా విద్యాశాఖ కర్నూలు ఆధ్వర్యంలో కర్నూలు పార్లమెంటు నియోజకవర్గపరిధిలోని డిఎస్సీ-2025 సెకండరీ గ్రేడ్ టీచర్ అభ్యర్థులకు ఎస్ పబ్లికేషన్స్ ద్వారా యూట్యూబ్‌లో ఉచిత అన్‌లైన్ శిక్షణ తరగతులు నిర్వహించడానికి నిశ్చయించి సంబంధిత గోడ పత్రికలను కర్నూలు జిల్లాకలెక్టర్ రంజిత్ బాషా, ఎంపీ బస్తిపాటి నాగరాజు, సెట్కూరు సీఈఓ, డిఈఓ, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి, ఎస్ పబ్లికేషన్స్ ప్రతినిధి వెంకటరెడ్డిలు అవిష్కరించారు. ఈసందర్భంగా ఎంపీ బస్తిపాటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిఎస్సీ ఫైల్‌పై సంతకం చేసి ఇచ్చిన మాట ప్రకారం మెగా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని వైసీపీ ప్రభుత్వంలో కర్నూలు జిల్లాలో టీచర్ల తీవ్రమైన కొరత ఉండి విద్యాభివృద్ధికి తీవ్ర అటంకం ఉండేదని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కర్నూలు జిల్లాపై ప్రత్యేక శ్రద్ధచూపి అత్యధిక టీచర్ పోస్టులను కేటాయించాలని అందులో 1680 సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులను కేటాయించారని కర్నూలు పార్లమెంటు పరిధిలోని అభ్యర్థులు కోచింగ్ కొరకు అనేక వ్యయప్రయాసాలకు గురవుతున్న విషయం దృష్టిలో వుంచుకొని రాష్ట్రంలో ఉత్తమ కోచింగ్ అందిస్తున్న వైఈఎస్ పబ్లికేషన్ వారితో మాట్లాడి కర్నూలు పార్లమెంటు పరిధిలోని అభ్యర్థులకు ఉచిత అన్‌లైన్ కోచింగ్ అందిస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా మాట్లాడుతూ డిఎస్సీ-2025 సెకండరీ గ్రేడ్ టీచర్ అభ్యర్థులకు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతం వారు వున్న ప్రదేశంలోనే అందుబాటులో ఉండేవిధంగా యూట్యూబ్ ద్వారా ఉచితంగా శిక్షణ ఇచ్చి వారికి ఉద్యోగ అవకాశాలు మెరుగుపరచడం ఈ కోచింగ్ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. తదుపరి సెట్కూరు సీఈఓ డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ అభ్యర్థులు అన్‌లైన్ శిక్షణ కొరకు ఫోన్ నం.9292207601కు వాట్సాప్ ద్వారా తమపేరు అడ్రస్ వివరాలు తెలుపుతూ అధార్‌కార్డు, బిఈడి సర్టిఫికెట్ కాఫీలను పంపి రిజిష్టర్ చేసుకున్న అభ్యర్థులకు యూట్యూబ్ లింకు పంపి వైఈఎస్ పబ్లికేషన్స్ వారి ద్వారా డిఎస్సీ, ఎస్జీటి సిలబస్‌కు చెందిన పాఠాలు ప్రశ్న పత్రాలు మొదలగునవి యూట్యూబ్ ద్వారా అందుబాటులో ఉంటాయని రిజిస్ట్రేషన్‌కు అఖరుతేది 07-05-2025 అన్నారు. అనంతరం డిఈఓ శామ్యూల్‌పాల్ మాట్లాడుతూ నిరుద్యోగ టీచర్ అభ్యర్థులకు ఇది మంచి అవకాశమని భవిష్యత్తులో ఇటువంటి కార్యక్రమాలు వర్చువల్ విధానంలో మరిన్నిచేయదాతమని తెలిపారు.



## ఉపాధి కూలీలంతా సభ్యులుగా చేరి సంఘం పెట్టుకోవాలి



**నందికొట్కూరు,మే 2.ప్రభాతవార్త:** ఉపాధి కూలీలు అంతా సభ్యులుగా చేరి సంఘం పెట్టుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.నాగేశ్వర్‌రావు పిలుపు నిచ్చారు. శనివారం మండల పరిధిలోని కోనేటమ్మపల్లె గ్రామంలో ఉపాధి పనులను సిఐటియు నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర బడ్జెట్‌లో నిధులు తగ్గించారని, వేసవిలో ఇస్తున్న సమ్మర్ అలవెన్స్‌ను రద్దు చేశారని, కూలీలకు పనిముట్లు ఇవ్వడంలేదన్నారు.పని చేసిన కూలీలకు ప్రతివారం కొలతలు వేసి పే స్లిప్పులు ఇవ్వాలని, కూలీలకు పనుల వద్ద కనీస వసతులు ఏర్పాటు చేయాలని ఆయ కోరారు.ఈ కార్యక్రమంలో టి.ఏ.నాగయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ సుధీర్, కూలీలు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీజీ చిత్రపటానికి పాలాభిషేకం..



**ఎమ్మిగనూరు క్రైం, మే 03 ప్రభాతవార్త:** కులగణను దేశవ్యాప్తంగా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చరిత్రాత్మక నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీగా స్వాగతిస్తున్నామని ఎమ్మిగనూరు పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ కాశీం వలి తెలిపారు. శనివారం అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దిశగా ప్రధమంగా దేశంలో కులగణనను తీయాలని రాహుల్ గాంధీ తీసుకున్న నిర్ణయం దేశంలోని బలహీన వర్గాలకు, సామాజిక న్యాయం సాధించడంలో కీలకమైందన్నారు. తెలంగాణ మోడల్‌ను దృష్టిలో పెట్టుకుని, ఈ కుల గణాంకాలు సమాజంలోని అన్ని వర్గాలకు అవసరమైన అభివృద్ధి దిశగా ముందడుగు వేసే అవకాశం కలిగిస్తుందని, కాంగ్రెస్ పార్టీ ఈ కుల గణాంకాల ప్రక్రియని సమర్థంగా అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఇస్తుంది. ఈ గొప్ప చర్యకు పట్ల రాహుల్ గాంధీకి ధన్యవాదాలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ మరొకసారి పూర్వ వైభవం సాధిస్తుందని తెలిపారు. దేశ ప్రజల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. పార్లమెంట్‌లో, రాజ్యసభలో కాంగ్రెస్ శ్రేణులు అనేక పోరాటాలు నిర్వహించడంతోనే కులగణన అంశాన్ని కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి అమలు చేయుటకు నిర్ణయం తీసుకుందన్నారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు వీరేష్ యాదవ్, రాజు, రఫిక్, లోకేష్, ఆసిఫ్, యోసన్న, అజయ్, విష్ణు, హర్ష, చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్ లేకుండా పురుగుమందులు, ఎరువుల షాపులను నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తాం

**పాములపాడు (రూరల్), మే 3, ప్రభాతవార్త:**



లైసెన్స్ లేకుండా పురుగుల మందులు, విత్తనాలు, ఎరువుల షాపులను నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామని మండల వ్యవసాయశాఖ అధికారి ఫణీశ్వర్‌రెడ్డి తెలిపారు. శనివారం పాములపాడు అగ్రికల్చర్ అఫీసు నందు ఎరువుల షాపుల డీలర్ల సమావేశం నిర్వహించి పలు హెచ్చరికలు జారీచేశారు. విత్తనాల, ఎరువుల షాపుల లైసెన్స్‌లు రెన్యూవల్ చేసుకోవాల్సిందిగా తెలిపారు. ఎరువుల షాపుల్లో క్యూఆర్ కోడ్ అతికించి రైతులతో ఆ కోడ్‌ను స్కాన్ చేయించి ఫీడ్‌బ్యాక్ వచ్చేవిధంగా ఉండాలని తెలిపారు. మండలంలో ఉండే విత్తనాలు, ఎరువుల షాపుల డీలర్లు, ఓఎల్ఎంఎస్ నందు రిజిష్టర్ చేసుకోవాల్సిందిగా తెలిపారు. షాపుల్లో రిజిష్టర్‌లను సక్రమంగా నిర్వహించాలన్నారు. అలాగే అనుమతులు ఉన్న మందులు, విత్తనాలు మాత్రమే కొనుగోలు చేసి రైతులకు విక్రయించాలన్నారు. నకిలీ విత్తనాలు, నకిలీ మందులు అమ్మినట్లయితే చర్యలు ఉంటాయన్నారు.

## 13న మండల సర్వసభ్య సమావేశం

**నందికొట్కూరు,మే 3,ప్రభాతవార్త:** ఈ నెల 13వ తేది నందికొట్కూరు మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షులు మురళీకృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహింబడుతుందని ఎం.పి.డి.వో. సుబ్రమణ్యంశర్మ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావవేశానికి ఎం.పి. ఎమ్మెల్యే, ఎం.పి.టి.సి.లు, సర్పంచ్‌లు హాజరు అవుతారని కావున అన్నిశాఖల అధికారులు తమకు సంభంధించిన పూర్తి సమాచారంతో హాజరు కావాలని ఆయన తెలిపారు.

## కౌలు రైతులను గుర్తించి ధృవీకరణ పత్రాలు ఇవ్వాలి



**కొత్తపల్లె, మే 3, ప్రభాతవార్త:** గ్రామాల్లో కౌలు రైతులను గుర్తించి వారికి పంట సాగు ధృవీకరణ పత్రాలు ఇవ్వాలని ఆత్మకూరు వ్యవసాయ సహాయ సంచాలకులు బి ఆంజనేయ అన్నారు. ఆయన శనివారం మండల కేంద్రం కొత్తపల్లి మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఏవో కే మహేష్ ఆధ్వర్యంలో రైతు సేవా కేంద్రం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అయాగ్రామాల వ్యవసాయ సిబ్బంది మట్టి నమూనాలను త్వరగా పూర్తిచేయాలన్నారు. వేసవిలో నీటి వసతి ఉన్న రైతులకు పప్పుజాతి పంటల సాగు ప్రాముఖ్యతను వివరించి వాటి సాగును పెంచాలన్నారు. గ్రామాల్లో కంది పంటను ప్రభుత్వ మద్దతు కొరకు ఇంకా రిజిస్ట్రర్‌చేయని నిర్ణిత సమయంలో రిజి స్ట్రర్ చేయాలని తెలిపారు. రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య కొరకు రిజిష్ట్రర్ కాని రైతులను గుర్తించి వారి రిజిస్ట్రేషన్ త్వరగా పూర్తిచేయాలని సూచించారు. ఈసమావేశంలో మండల రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఎమ్మిగనూరు క్రైం, మే 03 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు లెనిన్ భవన్ నందు ఏఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి తాలుకా సహాయ కార్యదర్శి విజేంద్ర అధ్యక్షత వహించగా మాజీ జిల్లా సహాయ కార్యదర్శి తిమ్మగురుడు ఏఐవైఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి రాజీవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 11 సంవత్సరాలు కావస్తున్నా దేశంలో యువతకు ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఇచ్చిన మాటలను గాలికి వదిలేశారని మండిపడ్డారు. నిరుద్యోగులను మోసం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై యువత పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మే 15 నుండి 18 వరకు తిరుపతిలో ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహసభలను నిర్వహించడం జరుగుతుందని, కావున యువత పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు భాస్కర్, రామాంజి, వాలి, వీరేష్, వెంకటేష్, ఆజామ్ తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక స్థలాన్ని పరిశీలించిన తహాశిల్దార్



**మంత్రాలయం,మే 3,ప్రభాతవార్త:** మండల పరిధిలోని చెట్నహళ్ళి గ్రామంలో వివాదంలో కొనసాగుతున్న స్మశాన వాటిక స్థలాన్ని మండల తహాశిల్దార్ సల్కాపురం రవి శనివారం పరిశీలించారు. గతకొంత కాలంగా ఈ స్మశాన వాటిక స్థలం గ్రామానికి చెందిన ఎస్‌సిలు,బిసిలమధ్య చిన్నపాటి వివాదం కొనసాగుతోంది. ఈ స్మశాన వాటిక పక్కనే ఉన్న ఎస్‌సిల గృహాలకు ఇబ్బందులు వస్తాయని ఎస్‌సిలు చెబుతుండగా బిసిలు మాత్రం స్మశాన వాటిక అక్కడే ఉండాలంటూ పట్టుబట్టారు. అయితే జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రస్తుతం స్మశాన వాటికపంచాయతీ యధావిధిగా కొనసాగుతోంది. కావున గ్రామస్తులు ఎవరూ ఈ స్మశాన వాటిక స్థలంపై వివాదాలు చేసుకోవద్దని తహాశిల్దార్ గ్రామ ప్రజలను ఆదేశించారు. అదేవిధంగా పరమాన్‌దొడ్డి గ్రామానికి చెందిన గంగానాయక్ పొలం సమస్యను తెలుసుకోవడానికి గ్రామంలో పర్యటించారు. అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. వీరివెంట మండల సర్వేయర్ అశోక్, విఆర్ఓ భీమయ్య తదితరులు ఉన్నారు.

## కర్రిగుట్టల అడవులపై సాయుధ బలగాలు దాడులు ఆపాలి



**నందికొట్కూరు,మే 3,ప్రభాతవార్త:** కర్రిగుట్టల అడవులపై సాయుధ బలగాల దాడులను ఆపాలని, ఆపరేషన్ కగార్ ఉపసంహ్మరించుకోవాలని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్తానిక సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయం నుండి నల్ల బ్యాడ్జీలతో పటేల్ సెంటర్ వరకు ర్యాలీ చేసి నిరసన తెలిపారు. ఈ సంధర్భంగా జిల్లా కార్యదర్శి వై.నరసింహ్మలు, సిపిఎంపార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.నాగేశ్వరరావు మాట్లాడుతు రాజ్యాంగ బద్దంగా నడుచుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధంగా ఆదివాసులను వారికి అండగా ఉన్న మావోయిస్టులను హతమార్చేందుకు కర్రిగుట్టల అడవులను చుట్టుముట్టడాన్ని వారు ఖండించారు. కాశ్మీర్లో టూరిస్టులకు ప్రజలకు భధ్రత కల్పించడంలో విఫలమైన ప్రభుత్వం కర్రిగుట్ట అడవులలో మాత్రం పదివేల మందికి పైగా సైన్యాన్ని దింపి ఆదివాసిలను,మావోయిస్టులను హాతమార్చేందుకు కూమింగ్ చేయడం దుర్మార్గమైన చర్య అని వారు వివర్శించారు. కావున వెంటనే ఆపరేషన్ కగార్‌ను ఆపాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫటియు రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.అరుణ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు మజీద్‌మియ్యా, అఖిలభారత రైతుకూలీ సంఘ జిల్లా కార్యదర్శి ఎం.గోపాల్,పివైఎల్ జిల్లా నాయకులు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## జనగణనలో కుల గణనన చేయడం హార్షణీయం

– బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి ఆర్ఎస్ఆర్ గోపాల్



**పాములపాడు (రూరల్), మే 3, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం వచ్చే జనగణనలో కులగణన చేయాలని నిర్ణయం తీసుకోవడం పట్ల జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి ఆర్ఎస్ఆర్ గోపాల్ హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ దేశంలో 75 కోట్లకు పైగా ఉన్న బీసీ వర్గాల చిరకాల డిమాండ్‌ను కేంద్రం గౌరవించినట్లుగా ఆయన అభిప్రాయపడ్డారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్యలకు ధన్యవాదాలు తెలిపారు. 1931లో బ్రీటిష్ ప్రభుత్వం తీసిన లెక్కల తర్వాత నరేంద్రమోఢీ ప్రభుత్వం సహస నిర్ణయంతీసుకుందని ఆయన అన్నారు. కులగణన తరువాత బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వశాఖ జనాభా ప్రాతిపదికన విద్యా ఉద్యోగ, ఉపాధి రాజకీయ రంగాల్లో రిజర్వేషన్ల పెంపు వంటి నిర్ణయాలు కూడ ఉంటాయని ఆయన అశాభావం వ్యక్తం చేశారు. బీసీల ఆశయాలకు అనుకూలంగా ప్రధాన మంత్రి నిర్ణయం తీసుకోవడం పట్ల బీసీలంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. భవిష్యత్తు తరాలకు కులగణన చేయడం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

## విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు



**కొత్తపల్లె, మే 3, ప్రభాతవార్త:** అంగన్‌వాడీ కార్యకర్తలు విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని సీడీపీవో మంగవల్లి హెచ్చరించారు. శనివారం కొత్తపల్లి, లింగాపురం, సింగరాజు పల్లి గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీచేసి దస్త్రాలను పరిశీలించారు. సమయపాలన పాటించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో నిల్వ ఉన్న పోషక పదార్థాల స్టాక్ పాయింట్ దస్త్రాలు సక్రమంగా ఉంచుకోవాలన్నారు.

## ఉచితంగా స్పోకెన్ ఇంగ్లీష్




**ఆదోని మే 3 ప్రభాతవార్త :** స్థానిక ఫెయిత్ హోమ్, పీపుల్స్ పాఠశాల లో కంప్యూటర్ బేసిక్స్ మరియు స్పోకెన్ ఇంగ్లీష్, సమ్మర్ క్యాంప్ ప్రారంభోత్సవం రాయచోటి సుబ్బయ్య చేతుల మీదుగా శనివారం ప్రారంభించటం జరిగింది. ఫెయిత్ హోమ్ ఫౌండర్ మరియు డైరెక్టర్ దానియేలు ప్రేమ్ కుమార్ ప్రతి విద్యార్థి, విద్యార్థినులు కచ్చితంగా కంప్యూటర్ బేసిక్స్ మరియు స్పోకెన్ ఇంగ్లీష్ చాలా అవసరం అని తెలియజేశారు ఇందుకు పీపుల్స్ పాఠశాల ఎంతగానో కృషి చేస్తుంది అన్నారు. శ్రీవాణి రెడ్డి, నీలం బండారి, పీపుల్స్ పాఠశాల స్టాఫ్ సంగటి ప్రేమ్ కుమార్, నాయుడు, జైపాల్, అనితమ్మ మరియు విద్యార్థులు పాల్గొనటం జరిగింది.

## మే 20 తేదిన గ్రామీణ సమ్మెకు మేము సైతం సిద్ధం



**ఆదోని రూరల్ మే 3 ప్రభాతవార్త :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక కర్షక విధానాలకు వ్యతిరేకంగా మే 20 తేదీన జరుగుతున్న గ్రామీణ సమ్మెలో మేం సైతం సిద్ధంగా ఉన్నామంటూ వ్యవసాయ కార్మికులు నినాదాలు చేశారు. శనివారం ఆదోని మండలం పాండవగల్ గ్రామంలో వ్యవసాయ కార్మికులతో సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే లింగన్న మండల కార్యదర్శి డి రామాంజనేయులు మాట్లాడారు. కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, రైతులకు కనీసం మద్దతు ధర చట్టబద్ధం చేయాలని, ఉపాధి కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించాలని 600 రూపాయలు వేతనం ఇవ్వాలని, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.పై సమస్యల పరిష్కారం కోసం మే 20వ తేదీన గ్రామీణ సమ్మెను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాండురంగ, గోవిందు, రైతు సంఘం మండల నాయకులు హనుమంత్ రెడ్డి, సిఐటియు నాయకులు అనిఫ్ భాష, వ్యవసాయ కార్మికులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబుతో రాష్ట్రం అభివృద్ధి సాధ్యం

: మండలంలో ప్రతి గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణాలు చేపడతాం

జిల్లా జడ్పిటిసిల సంఘం మాజీ అధ్యక్షులు మీనాక్షి



**చిప్పగిరి, మే, 03, ప్రభాతవార్త :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సాధ్యమని ఉపాధి హామీ రాష్ట్ర కన్వీనర్, జిల్లా జడ్పిటిసి సంఘం మాజీ అధ్యక్షుడు ఏరూరు మీనాక్షి నాయుడు పేర్కొన్నారు. శనివారం చిప్పగిరి మాజీ జెడ్పిటిసి సభ్యుడు ఏరూరుమీనాక్షి నాయుడు 49వ జన్మదిన వేడుకలను కర్నూలు, అనంతపురం జిల్లాల టిడిపి నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మీనాక్షి నాయుడుకి శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం టిడిపి నాయకులు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా జడ్పిటిసిల సంఘం మాజీ అధ్యక్షుడు టిడిపి సీనియర్ నాయకుడు ఏలూరు మీనాక్షి నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. అన్ని కులాల మతాల వారికి తెలుగుదేశం పార్టీలో సమ న్యాయం జరుగుతుందన్నారు. పార్టీలో పనిచేసిన ప్రతి కార్యకర్తకు నామినేటెడ్ పదవులు దక్కుతున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. చిప్పగిరి మండలంలో ప్రతి నాయకుని కార్యకర్తలును కలుపుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. మొన్న పర్యటనలో నీటిపారుదల శాఖ మంత్రి అనంతపురం జిల్లాలో పర్యటించగా ఆలూరు బ్రాంచ్ కెనాల్ కు తూమును ఏర్పాటు చేయాలని, అలాగే నగర దోన రిజర్వాయర్ నిర్మాణం చేపట్టి రైతులను ఆదుకోవాలని నీటిపారుదల శాఖ మంత్రిని కోరినట్లు తెలిపారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందిస్తూ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దికేర, చిప్పగిరి, గుంతకల్లు, విడపనకల్లు, గడేకల్లు, ఉరవకొండ, తదితర మండలాల టిడిపి నాయకులు పాల్గొన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు అమరప్ప, నీటిసంఘం అధ్యక్షులు దానప్ప, టిడిపి నాయకులు మిరపకాయల చంద్ర, యువత నాయకులు హరి, దళిత నాయకులు రామాంజనీ, సర్పంచ్లు కొండా పురుషోత్తం, బంటనహళ్ సురేష్, కోనంకి సతీష్, రాజేష్ శెట్టి, జనార్ధన స్వామి, రాజా, తో పాటు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏ ఐ వై ఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్స వ వేడుకలు



**ఎమ్మిగనూరు రూరల్ మే 3 ప్రభాతవార్త :** ఏఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు సందర్భంగా ఎమ్మిగనూరు పట్టణంలో లెనిన్ భవనం నందు జిల్లా సహాయ కార్యదర్శి విజయేంద్ర అధ్యక్షతన, రాష్ట్ర సమితి సభ్యులు రంగన్న, జిల్లా సహాయ కార్యదర్శి రాజీవ్, మాజీ జిల్లా సహాయ కార్యదర్శి తిమ్మా గురుడు పతాక ఆవిష్కరణ చేసి ఘనంగా నిర్వహించారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో గత 11 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం నిరుద్యోగులకు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను గాలికి వదిలేశారు. మిత్రులైన ఆదాని ,అంబానీలకు దేశాన్ని దోచిపెడుతున్నాడని ఎద్దేవా చేశారు. జమ్మూ కాశ్మీర్ పహల్గాం ఉగ్రదాడి పిరికిపంద చర్యని ఉగ్రవాదాన్ని యువకులంతా కలిసికట్టుగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వము పది నెలలు గడుస్తున్నా ఇంతవరకు నిరుద్యోగ భృతి, తల్లికి వందనం , అన్నదాత సుఖీభవ ,వంటి పథకాలను అమలు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఏఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సందర్భంగా దేశవ్యాప్తంగా యువతి, యువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై మే 15 నుండి 18 వరకు తిరుపతి మహానగరంలో 17వ జాతీయ మహాసభలు యువతి యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రామంజి వాలి వీరేష్ వెంకటేష్ పాల్గొన్నారు.

## రుద్రవరం మండల ప్రజలకు పోలీసుల హెచ్చరిక

**రుద్రవరం, మే 3, ప్రభాతవార్త**



వేసవికాలంలో ఊరు వదలి వెళ్లేవారితో పాటు ఆరుబయట, మేడపైన నిద్రించేవారు దొంగతనాలు జరిగే అవకాశమున్నందున అప్రమత్తంగా ఉండాలని శిరువెళ్ల ఎస్ఐ వరప్రసాద్ సూచిస్తున్నారు. ఆయన శనివారం మాట్లాడుతూ ప్రజలు ఇంటి నందు డబ్బు, బంగారం, విలువైన వస్తువులను ఉంచకుండ బ్యాంకు నందు, మరే ఇతర చోట భద్రంగా ఉంచుకోవాలన్నారు. దేవాలయాల్లో విలువైన వస్తువులు, హుండీ నగదు ఉంచకుండ ప్రతి రోజు గుడి నుంచి తీసి భద్రపరచాలని ఎస్ఐ సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

**రుద్రవరం, మే 3, ప్రభాతవార్త**

మండలంలోని రెడ్డిపల్లె గ్రామ సమీపంలో మోటారుసైకిలుపై నుంచి క్రిందపడి ఇరువురు గాయపడినట్లు గ్రామస్తులు తెలిపారు. నంద్యాలకు చెందిన మనోజ్ అనే వ్యక్తి మోటారుసైకిలుపై అహోబిలం లక్ష్మీనరసింహస్వామిని దర్శనం చేసుకుని తిరిగి వెళ్తుండగా రెడ్డిపల్లె గ్రామం వద్ద రోడ్డుపై కుక్కలు అడ్డుగా రావడంతో అదుపుతప్పి క్రిందపడ్డారు. గాయపడిన ఇరువురిని చికిత్స నిమిత్తం రుద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమచికిత్స అనంతరం మెరుగైన వైద్యసేవలు అందించేందుకు నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

## అమరావతి అభివృద్ధిని ఓర్వలేక వైసీపీ విషం చిమ్మే ప్రయత్నం



**కర్నూలు హాస్పిటల్, మే 3, ప్రభాతవార్త:** అమరావతి అభివృద్ధిని ఓర్వలేక రాజధానిపై వైసీపీ నాయకులు అంబటి లాంటి వాళ్లు మరోసారి విషయం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారని ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నంద్యాల నాగేంద్ర అరోపించారు. ప్రధాని మోధీ, సిఎం చంద్రబాబు నేతృత్వంలో ఆంధ్రుల కలల రాజధాని అద్భుతంగా నిర్మాణం అవబోతుంది. గతంలోను గ్రాఫిక్స్ అంటూ విషప్రచారం చేసి అమరావతి అభివృద్ధిని అడ్డుకోవాలని చుశారు. వైసీపీ హాయంలో మూడు రాజధానుల పేరుతో అమరావతిని విచ్ఛిన్నం చేసే ప్రయత్నం చేసి అడ్రస్ లేకుండా పోయారు. రూ.54 వేల కోట్లతో నిన్న ప్రారంభించిన పనులు అంబటికి కనబడలేదా అని ప్రశ్నించారు. ఏవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రజా రాజధాని అమరావతిని ఏవరు అడ్డుకోలేరన్నారు.

## అనారోగ్యంతో గ్రామసేవకుడు మృతి

– ఆర్థికసాయం చేసిన అధికారులు

**మంత్రాలయం,మే 3,ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిలకలడోణ గ్రామానికి చెందిన గ్రామ సేవకుడు టి.గుంటప్ప(65) అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న తహాశిల్దార్ సల్కాపురం రవి ఆదేశాల మేరకు ఆర్ఐ ఆదాము గ్రామ సేవకుని కుటుంబాన్ని పరామర్శించారు. గ్రామ సేవకుని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంత్యక్రియల నిమిత్తం గ్రామ సేవకుని కుటుంబ సభ్యులకు రూ.10,000 ఆర్థికసాయం చేశారు. వీరివెంట విఆర్ఓ ప్రభాకర్,గ్రామ సేవకులు అనిల్,పంపాపతి తదితరులు ఉన్నారు.

# పదవతరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టరు

**- తల్లిదండ్రులు గర్వపడే స్థాయికి పిల్లలు ఎదగాలి : జిల్లా కలెక్టరు**

**నంద్యాల, మే 3, ప్రభాతవార్త ప్రతినిధి**
పదవతరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి రాయలసీమజోన్‌లో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులను జిల్లాకలెక్టరు జి.రాజకుమారి అభినందించారు. శనివారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో పదవతరగతి పరీక్షల్లో ఉత్తమఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించేందుకు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కలెక్టరు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిఇఓ జనార్ధనరెడ్డి, జిల్లా సాంఘికసంక్షేమ అధికారి చింతామణి, డిసిఓ శ్రీదేవి, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు జి.రాజకుమారి మాట్లాడుతూ ఈ ఏడాది మార్చి మాసంలో జరిగిన పదవతరగతి పరీక్షల్లో 81శాతం ఉత్తీర్ణత సాధించి రాయలసీమ జోన్‌లోనే జిల్లాను ప్రథమ స్థానంలో నిలబెట్టేందుకు కృషి చేసిన విద్యార్థులను అభినందిస్తూ ప్రశంసించారు. పదవతరగతి పరీక్షలు ఏ ఏత్సాహంతో చదివి ఉత్తీర్ణులయ్యారో అదే ఉత్సాహం, తపన జీవితంలో ఆఖరిమెట్టువరకు కొనసాగించాలని విద్యార్థులకు ఉద్భోదించారు. పదవతరగతి ఉత్తీర్ణతతోనే మురిసిపోకుండ భవిష్యత్తులో రాబోయే పోటీపరీక్షల్లో విజయాలు సాధించేందుకు నిరంతర సాధన చేపట్టాలన్నారు. మనదేశంలో నిర్వహించే రాష్ట్ర జాతీయపరీక్షలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. మీ చుట్టుప్రక్కల పరిసర ప్రాంతాలతో పాటు రాష్ట్రం, దేశంలో జరుగుతున్న అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉంటూ ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకుంటూ ఉండాలన్నారు. పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థుల తల్లిదండ్రులు చాలా సంతోషంగా ఉన్నారని, తల్లిదండ్రులు గర్వపడే స్థాయికి పిల్లలు ఎదగాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు, గురువులు చెప్పిన విషయాలు తప్పనిసరిగా వింటే ఉజ్వలభవిష్యత్తు ఉంటుందని కలెక్టరు చెప్పారు. పెద్దలు ఎంతో



అనుభవపూర్వకంగా చెప్పే మాటలే భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదగడానికి దోహదపడతాయని జిల్లా కలెక్టరు విద్యార్థులకు హితవు పలికారు. పిల్లలకు అవసరమయ్యే వస్తువులు పాఠ్యపుస్తకాలు తల్లిదండ్రులే సమకూరుస్తారని.. ఆడంబర వస్తువులు కావాలని తల్లిదండ్రులను ఇబ్బందిపెట్టవద్దని బోధించారు. జిల్లాలో ఇంకా 19శాతం విద్యార్థులు పదవతరగతి పరీక్షలు ఉతీ ర్ణత సాధించేలేకపోయారని, కారణాలు విశ్లేషించుకుని త్వరలో రాబోయే సప్లిమెంటరీ పరీక్షల్లో పాసయ్యే విధంగా చదివించి మెలకువలు నేర్పించాలని ఉపాధ్యాయులను తల్లిదండ్రులను ఈ సందర భంగా కలెక్టరు కోరారు. విద్యార్థులు పరీక్షల్లో ఉత్తీర్ణత సాధిస్తే ఆనందం అధికంగా ఉంటుందని అందుకు తల్లిదండ్రులు సహకరించాలన్నారు. అనంతరం పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులను జిల్లా కలెక్టరు బహుమతులు అందజేసి అభినందించారు. అదే విధంగా వారి అభ్యున్నతి కోసం కృసి చేసిన ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ శాలువాతో సత్కరించారు.

# ప్రతి రైతు భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలి

**- సబ్సిడిపై పిచికారి యంత్రాలను అందించిన జిల్లా వ్యవసాయాధికారిణి శ్రీమతి పి.యల్.వరలక్ష్మీ**

**వెల్దుర్తి,మే3,ప్రభాతవార్త :**
ప్రతి రైతు భూసారపరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారిణి శ్రీమతి పి.యల్. వరలక్ష్మి అన్నారు. మండలంలోని కలుగోట్ల గ్రామంలో మండల వ్యవసాయాధికారి ఆర్.అక్బర్‌బాష అధ్యక్షతన శనివారం భూసారపరీక్షల ఆవశ్యకతపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జిల్లా వ్యవసాయాధి కారిణి శ్రీమతి పి.యల్.వరలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై భూసార పరీక్షలకు మే నెల సరైన సమయమన్నారు. వీటి వల్ల ఆయా భూములకు ఏ మందులు అవసరమో, ఏ పంటలు వేయాలో తెలుస్తుందన్నారు. ఫలితంగా అధిక దిగుబడి సాధ్యం అవుతుందన్నారు. రైతుసోదరులు గ్రామాల్లోని రైతుసేవా కేంద్రాలను సంప్రదించి భూసార పరీక్షలు చేయించుకోవాలని



సూచించారు. అనంతరం కౌలుపై సాగు చేస్తున్న రైతులకు ఆమె కౌలుకార్డులు అందించారు. రాయితీపై రైతులకు పిచికారి యంత్రాలను పంపిణీ చేశారు. అదేవిధంగా రైతులకు ఆహార, పోషకాహార భద్రత పథకం(ఎఫ్ఎన్ఎస్) ద్వార రైతులకు 50 శాతం సబ్సిడీపై వేపనూనె పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారిణి శ్రీమతి పి.యల్.వరలక్ష్మి, పత్తికొండ ఏడిఏ మోహన్ విజయ్ కుమార్, మండల వ్యవసాయాధికారి ఆర్.అక్బర్‌బాష, గ్రామసర్పంచ్ మదిలేటి, ఏఇఓ అజయ్‌భార్గవ్, శ్రావణ్ కుమార్‌రెడ్డి, ఆర్ఎస్‌కె ఇంచార్జ్, రైతులు రత్నమయ్య, రమణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై ర్యాగింగ్‌లకు పాల్పడే ఆకాయితులకు మంత్రి బిసి వార్నింగ్



**నంద్యాల, మే 3, ప్రభాతవార్త ప్రతినిధి**
మహిళలపై ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్‌కు పాల్పడే ఆకతాయిలకు రాష్ట్రరోడ్లు భవనాలు, పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బిసి.జనార్ధనరెడ్డి వార్నింగ్ ఇచ్చారు. మహిళలు, విద్యార్థినిలపై వేధింపులకు పాల్పడే ఆకతాయిలపై కేసులు నమోదు చేయడంతో కఠినచర్యలు తీసుకుంటామన్నారు. శనివారం బనగానపల్లె డిగ్రీ కళాశాల అభివృద్ధి పనుల భూమి పూజ అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆకతాయిలపై మంత్రి మండిపడ్డారు. మహిళల విషయంలో హద్దుదాటి వ్యవహరిస్తే ఎంతటివారైనా ఉపేక్షించవద్దని పోలీసు అధికారులను ఆదేశించారు. మహిళలు, చిన్నారుల భద్రతపట్ల కూటమి ప్రభుత్వం సీరియస్‌గా ఉందని మంత్రి అన్నారు.

# అవుకు చెన్నకేశవస్వామి ఆలయాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తాం - మంత్రి బీసీ

**అవుకు, మే3, ప్రభాతవార్త:**
అవుకు పట్టణంలోని పురాతన శ్రీ భూదేవి సమేత చెన్నకేశవస్వామి ఆలయ అభివృద్ధికి తోడ్పాటునందిస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాల, పెట్టుబడుల మరియు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి వెల్లడించారు. శనివారం దేవాలయ అభివృద్ధి పై మంత్రి చెన్నకేశవస్వామి ఆలయంలో ఎండోమెంట్, పోలీస్ అధికారులతో మరియు రైతు సంఘంతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ మాట్లాడుతూ చెన్నకేశవస్వామి ధూపదీప నైవేద్యాలకు తన సొంత నిధులు వెచ్చించి నిర్వహిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఇక నుంచి తిరుణాల ఉత్సవాలను దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది అంగరంగ వైభవంగా నిర్వహిస్తామన్నారు. అవుకు చెన్నకేశవస్వామి ఆలయాన్ని పూర్తిగా ప్రక్షాళన



చేస్తామని మంత్రి తెలిపారు. అలాగే ప్రత్యేకంగా ఆలయానికి ఒక నూతన కమిటీని నియమిస్తామన్నారు. ఆలయ మాన్యం భూముల పై మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆలయంలోని సమస యలను గుర్తించి అభివృద్ధి చేసి తీరుతామన్నారు. ప్రజలు ఎవరైనా పెళ్లిళ్లు చేసుకునేందుకు వీలుగా షెడ్, ఒక హాల్‌ను నిర్మించేందుకు స్థలాన్ని పరిశీలించి అభివృద్ధి చేస్తామన్నారు. ఈనెల 9వ తేది నుండి మొదలై 16వ తేది వరకు జరిగే శ్రీ భూలక్ష్మి సమేత చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు అవుకు చరిత్రలో జరగని విధంగా అంగరంగ వైభవంగా జరిగేందుకు నా వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని మంత్రి తెలియజేశారు. ఈ కార యక్రమంలో దేవాదాయశాఖ జిల్లా అధికారులు, సీఐ మంజునాథరెడ్డి, ఎస్ఐ రాజారెడ్డి, అవుకు మండల టీడీపీ అధ్యక్షులు ఉగ్రసేనారెడ్డి, కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి, చల్లా విజయ్‌భాస్కర్‌రెడ్డి, పట్టణ టీడీపీ నాయకులు వెంకటరమణ నాయక్, అరవింద్ నాయక్, తిక్కన్న, దంతెల రమణ, దశెట్టి శ్రీరాములు, బత్తిన మద్దిలేటి గౌడ్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బీసీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి దంపతులు

**బనగానపల్లెరూరల్, మే3, ప్రభాతవార్త:**
బనగానపల్లె మండలంలోని యాగంటిపల్లె గ్రామంలో శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు



పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆయన సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డిలు శనివారం హాజరయ్యారు. ఈ మేరకు విగ్రహ ప్రతిష్ఠ కార యక్రమానికి విచ్చేసిన మంత్రి బీసీ దంపతులకు స్థానిక టీడీపీ యువనాయకులు, యాగంటిపల్లె ఉపసర్పంచ్ బండి మౌలీశ్వరరెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు, ఆలయ నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రి దంపతులు శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం మంత్రి దంపతులకు అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేసి ఆశీర్వచనాలు పలికారు. అలాగే యాగంటిపల్లె గ్రామస్తులను ఆప్యాయంగా పలకరించి మంత్రి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు కలెక్టర్ అభినందనలు



**ఆళ్లగడ్డ, మే 3, ప్రభాతవార్త:**
పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి రాయలసీమ జోన్‌లో జిల్లాను మొదటిస్థానంలో ఉంచడానికి కృషిచేసిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ శనివారం అభినందించారు. ఇందులో ఆళ్లగడ్డ కందుకూరు రోడ్డులోని డా.బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థిని కీర్తన 600 మార్కులకు 590 మార్కులు సాధించి జిల్లా కలెక్టర్ రాజకుమారి చేతుల మీదుగా బహుమతులు, అభినందనలు అందుకున్నారు. అనంతరం గురుకుల పాఠశాల విద్యార్థినిలు ఉత్తమ ఫలితాలు సాధించుటకు కృషిచేసిన ప్రిన్సిపాల్ సంధ్యరాణి, అధ్యాపకులను జిల్లా కలెక్టర్ శాలువతో సత్కరించారు. ఈకార్యక్రమంలో డిఈఓ జనార్థన్‌రెడ్డి, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి చింతామణి, డిపిఓ శ్రీదేవి, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వమద్దతు ధరతో జొన్నలు కొనుగోలు

**-జాయింటు కలెక్టరు విష్ణుచరణ్**

**నంద్యాల, మే 3, ప్రభాతవార్త ప్రతినిధి**
ప్రభుత్వ మద్దతు ధరతో జొన్నలు కొనుగోలు చేసే నేపథ్యంలో నంద్యాల జిల్లాలో 30వేల టన్నుల జొన్నల కొనుగోలుకు అనుమతి ఉందని జాయింటుకలెక్టర్ సి.విష్ణుచరణ్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జొన్నల కొనుగోలు అంశాలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింటుకలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో 30వేల టన్నుల జొన నల కొనుగోలుకు నేటివరకు 5వేల మెట్రిక్ టన్నుల జొన్నలు



మాత్రమే కొనుగోలు చేశారన్నారు. ఇంకా 25వేల టన్నుల జొన్నలు కొనుగోలు చేసేందుకు అవకాశం ఉందన్నారు. రైతు సేవా కేంద్రపరిధిలో వ్యవసాయ సిబ్బంది ద్వారా షెడ్యూలింగ్ చేసుకున్న తరా వతనే జొన్నలు అన్‌లోడింగ్‌కి తీసుకువచ్చేలా రైతులకు తెలియజేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎలాంటి షెడ్యూల్ చేయకుండ జొన్నలు తీసుకువస్తే సంబంధిత రైతుల జొన్నలు కొనుగోలు చేయబడవని తెలిపారు. షెడ్యూల్ చేయించుకున్న ప్రతి రైతు తమపత్రాలు ఆధార్, బ్యాంకు పాస్‌బుక్, పొలం పాసుబుక్‌లను ఖచ్చితంతా తీసుకురావడంతో పాటు అప్పాయింట్ చేసిన ఏజెన్సీవారికి ఇచ్చి ఆన్‌లైన్‌లో ట్రక్ షీట్ జనరేట్ చేయించుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు తమ జొన్నల వాహనాలను అన్‌లోడింగ్ గౌడౌన్‌కి తీసుకువచ్చి రెండు మూడురోజులు నిరీక్షించవద్దని తెలిపారు. రైతులెవ్వరు అపోహలకు గురికావద్దని, ఎఫ్ఎక్యూ నాణ్యత ప్రమాణాల ప్రకారం ప్రతి రైతుజొన్నలను కొనుగోలు చేస్తామని కలెక్టరు వివరించారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బాధితులను పరామర్శించిన జిల్లా కలెక్టర్

**- నాయిబ్రహ్మణ స్టేట్ డైరెక్టర్ పాలకవీటి విజయ్‌కుమార్**



**కరూ నలు హాస్పిటల్, మే 3, ప్రభాతవార్త:**
ఆధోని పట్టణ వాసులు శ్రీశైలం దర్శనానంతరం తిరిగి వస్తు నంద్యాల జిల్లా బైర్లూటి సమీపంలో ప్రమాదానికి గురై గాయపడి కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న బాధితులను శనివారం నాయి బ్రహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పాలకవీటి విజయ్‌కుమార్ పరామర్శించారు. పురుషల మరియు స్త్రీల వార్డుల్లో చికిత్స పొందుతున్నవారి వద్దకు వెళ్లి వారి ఆరోగ్యపరిస్థితి తెలుసుకున్నారు. అందోళన చెందవద్దని మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటామని బాధితులకు ధైర్యం చెప్పారు. ఈసందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ చనిపోయిన బాధితులకు, గాయపడిన బాధితులకు ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామిఇచ్చారు. ఈవిషయంపై ఐటిశాఖ మంత్రి నారా లోకేష్ ట్విట్టర్ ద్వారా స్పందించారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామి ఇచ్చారు. జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లును అడిగి గాయపడ్డ వారి ఆరోగ్యపరిస్థితి, చికిత్స వివరాలు తెలుసుకున్నారు. అంతే కాకుండా జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని కోరడమైంది. ఈకార్యక్రమంలో ఆధోని నాయిబ్రహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు ఈరన్న, నాయిబ్రహ్మణ సాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి రంగస్వామి, ఆధోని నాయిబ్రహ్మణ సంఘం నాయకులు మునిస్వామి, చిట్టిబాబులు పాల్గొన్నారు.

# మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డికి వినతిపత్రం

**: కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు**



**బనగానపల్లెరూరల్, మే3, ప్రభాతవార్త:**
రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డికి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. శనివారం మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డిని కలిసి గ్రామీణ ప్రాంతాల్లో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ద్వారా వైద్య సేవలు అందిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు గత ఆరు సంవత్సరాలుగా తమకు ఉద్యోగ భద్రత, ఆర్థిక భద్రత లేకుండా పోయిందని గత ఏడు నెలలుగా జీతాలు బకాయిలు పెట్టడం, క్లినిక్ అద్దె బకాయిలు వంటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఉద్యోగుల క్రమబద్ధీకరణ, పని ఆధారిత ప్రోత్సాహకాలు, క్రమబద్ధీకరణ, ఎన్‌హెచ్ఎం ఉద్యోగులతో సమానంగా 23శాతం వేతన సవరణ, ఈపీఎఫ్‌వో పునరుద్దరణ, ఎఫ్ఆర్ఎస్ నుండి మినహాయింపు వంటి సమస్యలను మా తరుపున ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని వారు మంత్రిని కోరారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్న నేపథ్యంలో ఇలాంటి అంశాల పై ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటుందని మంత్రి తెలియజేశారు. అయినప్పటికి ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే ప్రయత్నం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

# మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

**ఎమ్మెల్యే డాక్టర్ పీవీ పార్థసారథి**



**ఆదోని మే 3 ప్రభాతవార్త :** శ్రీశైలం యాత్ర లో ఆక్సిడెంట్ జరిగి మృతి చెందిన కుటుంబాలకు మరియు గాయపడిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి అన్నారు. శ్రీశైలం దర్శనం చేసుకుని తిరిగి సొంత ఊరు ఆదోని వస్తున్న ప్రయాణంలో ప్రమాదవ శాత్తు ఆక్సిడెంట్ లో మృతి చెందిన వారి భౌతిక కాయాలు కు శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మరియు తాసిల్దార్ శివ రాముడు , అధికారుల తో కలసి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి సంఘటన జరగటం బాధాకరం అని తెలియజేశారు. బులోరో వాహనం లో ఈ విధంగా కింద, పైన ఓవర్ లోడ్ లో ఎవ్వరూ కూడా ప్రయాణించ వద్దని ప్రజలకు కోరారు. మృతి చెందిన కుటుంబాలకు యాక్సిడెంట్లో గాయపడిన కుటుంబాలకు ప్రభుత్వం నుండి రావాల్సినటువంటి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే పార్థసారధి గారు హామీ ఇచ్చారు.

# విద్యుత్ సర్క్యూట్ తో.. రెండు ఆవులు ఒక పొట్టేలు మృత్యువాత

**ఆదోని రూరల్ మే 3 ప్రభాతవార్త :** ఆదోని మండలం పరిధిలో పెద్ద తుంబలం గ్రామం పరిసరాల లో శుక్రవారం రాత్రి గాలి వాన బీభత్సంలో విద్యుత్ స్తంభం నేలకొరిగి రెండు ఆవులు ఒక పొట్టేలు దుర్మరణం బాధ్యతలు తెలిపిన వివరాల మేరకు ప్రహల్లాద పసుపు రసం కోసం పొలం కి తీసుకెళుతుండగా ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు కావున ప్రభుత్వం మా మీద దయవుంచి మాకు ఆర్థికంగా సాయం చేయాలని కోరారు.



# వరి గడ్డి వామి పడి బాలుడు మృతి

**తుగ్గలి, మే 3, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాంపల్లి గ్రామంలోని బోయబుచ్చి రామాంజనేయులు, బోయబుచ్చి సరస్వతిల కుమారుడు రమేష్‌బాబు(13) అనే బాలుడు కల్లంలో పశువులకు మేత వేసేందుకు వరిగడ్డి తీస్తుండగా అకస్మికంగా వామి కూలి రమేష్‌బాబు మీద పడడంతో అతను



కుప్పకూలి పోయాడు. ఎవరు గమనించక పోవడంతో దాదాపు రెండు గంటల పాటు గడ్డిలో స్పృహతప్పి ఉండడంతో ఊపరి ఆడక మృతి చెందినట్లు తెలిసింది. ఉన్న ఒక్క కుమారుడు మృతి చెందడంతో వారి భాధలు వర్ణణాతీతం.

# ప్రమాద వశాత్తు కడమగుంట్లలో వ్యక్తి మృతి

**తుగ్గలి, మే 3, ప్రభాతవార్త:** ట్రాక్టర్‌తో పొలం దున్నుతుండగా జరిగన ప్రమాదంలో కె.సుధాకర్(38) అనే వ్యక్తి మృతి చెందాడు. మండల పరిధిలోని కడమగుంట్ల గ్రామానిక చెందిన కె.హనుమంతు కుమారుడు సుధాకర్ ఈ నెల 1వ తేదీన ట్రాక్టర్‌తో పొలం దున్నుతుండగా ఇంజన్ రాయిపై ఎక్కి



అదుపుతప్పడం వలన అతను కింద పడడంతో తలకు బలమైన గాయాలు అయ్యాయి. దీంతో అతనిని కర్నూలు గౌరి గోపాల్ హాస్పటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతు కోలుకోలేక శనివారం మృతి చెందాడు. మృతిని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు జొన్నగిరి పోలీసులు తెలిపారు. మృతునికి ఇద్దరు సంతానం కలరు.

# నంద్యాల జీఎంసీ ప్రిన్సిపల్‌గా ఏ.సురేఖ

**నంద్యాల హాస్పటల్, మే 3, ప్రభాతవార్త:**
నంద్యాల మెడికల్ కళాశాల ప్రిన్సిపల్‌గా ఏ.సురేఖ నియమితులయ్యారు. ప్రభుత్వ ఆసుపత్రులకు సూపరిన్‌డెంట్స్, మెడికల్ కళాశాలలకు ప్రిన్సిపాల్స్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారి చేసింది. ఒంగోలు ప్రభుత్వ ఆస్పత్రి సూపరిన్‌డెంట్‌గా కె.వి.సుబ్రమణ్యం, శ్రీకాకుళం జిజిహెచ్‌కు అమూల్య, విజయవాడ జిజిహెచ్‌కు ఏ.వెంకటేశ్వరరావు, మచిలీపట్నం జిజిహెచ్‌కు వి.మన్మధరావు, తిరుపతి జిజిహెచ్‌కు ఏ.రాధ నియమితులయ్యారు. అలాగే విశాఖ ఏఎంసీ ప్రిన్సిపల్‌గా కెవిఎస్ఎం సంధ్యదేవి, నెల్లూరు ఏసీఎస్ఆర్ కళాశాల ప్రిన్సిపల్‌గా జి.రాజేశ్వరి, కాకినాడ జీఎంసీ ప్రిన్సిపల్‌గా ఏ.విష్ణువర్ధన్, కడప ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్‌గా టి.జమున, స్విమ్స్ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్‌గా రవిప్రభ నియమితులయ్యారు.

# పందులను నగరానికి దూరంగా పోషించాలి

**- పెంపకపు దారులతో నగర పాలక కమిషనర్ ఎస్ రవీంద్ర బాబు**

**కర్నూలు మున్సిపల్, మే 3, ప్రభాతవార్త:**
రాష్ట్ర ఉన్నతన్యాయ స్థాన ఉత్తర్వులు రాష్ట్ర ప్రభుత్వ జివో సంఖ్య 323 ప్రకారం పందులను నగర పరిధిలో పోషించేందుకు వీలు లేదని వాటిని నగరానికి 5 కిలోమీటర్ల దూరంలో పోషించాలని నగర పాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు యజమానులకు స్పష్టం చేశారు. శనివారం పందుల పెంపకం దారులతో స్థానిక ఎస్‌బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగర పాలక సమావేశ మందిరంలో జిల్లా మానిటరింగ్ కమిటీ కన్వీనర్, నగరపాలక కమిషనర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసందర భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పందులను పోషించడం వల్ల పరా యవరణానికి హాని చేస్తాయని వాహనదారులకు ఇబ్బందులుకలిగిస్తాయని పేర్కొన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని నగరానికి దూరంగా పందులను పోషించేలా చర్యలు తీసుకునేందుకు రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వుల, రాష్ట్ర ప్రభుత్వ జివో 323 మార్గదర్శకాలను అమలుచేసేందుకు జిల్లా కలెక్టర్ జిల్లా మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కల్లూరు మండలం బస్తిపాడు గ్రామపరిధిలో సర్వేనం.362 లేదా 552 నందు 4.15 ఎకరాల స్థలం కేటాయించేందుకు ప్రభుత్వం



సిద్దంగా ఆ భూములను పందుల పెంపకం దారులు పరిశీలించి ఏదైన ఒక స్థలం ఎంపిక చేయాలని కోరారు. కార్యక్రమంలో పశుసంవర్థకశాఖ జాయింట్ డైరెక్టర్ జి శ్రీనివాస్, అదనపు జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి ఎల్ భాస్కర్, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ ఎం నాగశివలీలా, డిఎల్‌పిఓ టి లక్ష్మీ, కర్నూలు రూరల్ తహశీల్దార్ ఎవి రమేష్‌బాబు, కర్నూలు రెవిన్యూ డివిజనల్ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ అఫీసర్ వేణుగోపాల్‌రావు, ఆదోని మున్సిపల్ కమిషనర్ ఎం కృష్ణ, ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ ఎన్ గంగిరెడ్డి, గూడురు నగర పంచాయితీ కమిషనర్ ఎవి రమేష్ బాబు, ప్రజారోగ్య అధికారి డా.విశ్వేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల దాడిలో మృతి చెందిన బాలుడి కుటుంబానికి రూ.5లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ఎమ్మెల్యే

**- వీడియోకాల్ ద్వారా బాధిత కుటుంబానికి పరామర ్శ**

**బేతంచెర్ల, మే3, ప్రభాతవార్త:**
నగర పంచాయతీ పరిధిలోని హనుమాన్‌నగర్‌లో వీధికుక్కల దాడిలో మృతి చెందిన సయ్యద్ మొహిద్దీన్(4) కుటుంబానికి తక్షణ సహాయంగా రూ.5లక్షలు ఆర్థిక సహాయాన్ని అందజేయాలని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి శనివారం ప్రకటించారు. హనుమాన్‌నగర్ కాలనీకి చెందిన బాలుడి తల్లిదండ్రులు ఆశాబీ, హుస్సేన్‌బాషాలతో వారి కుటుంబ సభ యలను ఎమ్మెల్యే వీడియోకాల్ ద్వారా పరామర్శించారు. ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మున్సిపల్ కౌన్సిల్ ద్వారా రూ.2లక్షలు, ప్రభుత్వం ద్వారా కలెక్టర్ నుండి రూ.3లక్షలను తక్షణమే ఆర్థిక సహాయం అందజేస్తామని తెలిపారు. అలాగే టీడీపీ యువనాయకురాలు కోట్ల చిత్రమ్మ రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని టీడీపీ నాయకుల ద్వారా బాధిత కుటుంబానికి అందజేశారు. పట్టణంలోని టీడీపీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య, నాయకులు పోలూరు రాఘవరెడ్డి, తిరుమలేష్ చౌదరి, వర్దన్‌రెడ్డి, పలువురు ఇతర నాయకులు ఆ కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ప్రస్తుతం ఎమ్మెల్యే అందుబాటులోలేరని వచ్చిన వెంటనే కుటుంబాన్ని పరామర్శించడం జరుగుతుందని వారు తెలిపారు.

